VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702982

నంపుటి 19 నంచిక 19] విజయవాడ 7—4—1969 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 53–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

మద్యనిషేధం అమలుకు బెంగాల్ ప్రభుత్వ వ్యతిరేకత

కలకత్తా, ఏప్రిల్ 6

పశ్చిమ బెంగాల్‌లో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు ఎక్సైజు మంత్రి శ్రీకృష్ణ చంద్ర హాల్దార్ నే డిక్కడ చెప్పారు.

204 మంది ప్రత్యేక తెలంగాణా ఆందోళనకారుల అరెస్టు

జంటనగరాలు, తదితర తెలంగాణా జిల్లాలలో

హైదరాబాద్, ఏప్రిల్ 6

జంట నగరాల్లోను, తెలంగాణా జిల్లాలలోను, నిన్న రాత్రి, నేడు అల్లర్లను, అరాచకాలను రెచ్చగొడుతున్న పలువురు ప్రత్యేక తెలంగాణాఆందోళనకారులను204 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు యిక్కడికి అందినవార్తల ద్వారా తెలియవచ్చింది

నిన్నరాత్రి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద. భారత శిక్షాస్మృతిలోని ప్రివెంటివ్ సెక్షన్ క్రింద 8 మంది ప్రత్యేక తెలంగాణా ఆందోళనకారులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

అరెస్టు అయిన వారిలో విద్యార్థి నాయకుడు మల్లిఖార్జున్ వున్నాడు, ఆయన విప్లవ పత్రికలకు ఒక ప్రకటనను పంచిపెడుతుండగా అరెస్టు చేశారు.

కె. ఆర్. ఆమోస్, ప్రతాప్ కిషోర్, మరో జర్నలిస్టు నరసింహారెడ్డి, ఎస్ ఎస్ సి. కార్యదర్శి సి. చెల్లప్ప, ఉస్మానియా విశ్వవిద్యాలయ యస్.జి.వో. సంఘ అధ్యక్షుడు కమలా మనోహర్, జలీల్ పాషా తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు మదన్ మోహన్ ప్రభృతులు అరెస్టు చేయబడ్డారు.

నిన్న రాత్రి అదిలాబాదులోనూ కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ సమితి అధ్యక్షులతో సహా అనేక మంది వ్యక్తులు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు చెయ్యబడ్డారు. సుమారు 100 మంది వరకు అరెస్టు చెయ్యబడ్డారు. వీరిలో కొందరు భారత శిక్షాస్మృతి 151 క్రింద అరెస్టు అయ్యారు.

ఇతర జిల్లాల్లోకూడా చాలమందిని అరెస్టు చేసినట్లు ధృవీకరింపబడని వార్తల ద్వారా తెలియవస్తోంది.

స్థానిక జర్నలిస్టు, సమితి అడ్‌హాక్ కమిటీ సభ్యుడు ఆదిరాజు వెంకటేశ్వరరావు, మేడ్చల్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ మాధవరెడ్డి నేటి తెల్లవారుఝామున కస్టడీలోకి తీసుకోబడ్డారు.

మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాసమితి కన్వీనరు శ్రీ రామిరెడ్డి, మరో ముగ్గురు నల్లగొండ ప్రజా సమితి సభ్యులు నల్లగొండలో అరెస్టు చేయబడ్డారు.

అరెస్టుల వివరాలు

గతరాత్రి, నేటి ఉదయం నగరంలోనూ, తెలంగాణాజిల్లాలలోనూ ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి సంబంధించి 204 మందిని అరెస్టుచేసినట్లు అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది.

వీరిని ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద లేదా 151 సి. ఆర్. పి సి. సెక్షన్ క్రింద గాని అరెస్టు చేశారు.

ఇందిపెండెంటు కానన సభ్యులు శ్రీ టి. పురుషోత్తమరావుతోసహా 41 మంది ని ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రిందనూ, 163 మందిని సి. ఆర్. పి సి సెక్షన్ క్రింద అరెస్టు చేశారు

ఆదిలాబాద్ జిల్లాలో 44 గురిని, హైదరాబాదు జిల్లాలో ముగ్గురిని, ఖమ్మంలో 13 మందిని, కరీంనగర్‌లో 7 గురిని, మహబూబ్‌నగర్‌లో 6 గురిని, మెదక్‌లో 48 మందిని, నల్లగొండలో 26 గురిని నిజామాబాదులో 33 గురిని, వరంగల్లులో 7 గురిని హైదరాబాదు నగరంలో 7 గురిని అరెస్టు చేశారు.

వరంగల్లు జిల్లాలో అరెస్టయిన వారిలో శ్రీయుతులు టి పురుషోత్తమరావు (కానన సభ్యులు), రమోత్తమరెడ్డి, జి. జనార్దన్, వి. వైకుంఠం, టి. నిడుదు యస్. సత్యనారాయణరెడ్డి కె. నరసింహారెడ్డి, జగన్మోహనరావు (వరంగల్ తాలూకా ఎన్. జి. ఓ. అసోసియేషన్ అధ్యక్షులు) కమలాకరరావు (వర్తకసంఘం అధ్యక్షులు) ఉన్నారు.

ఆదిలాబాదు జిల్లాలో అరెస్టయిన 39 మందిలో 31 మంది, మంచిర్యాలలో 11 మంది, జెల్లంఎల్లిలో, ముగ్గురు,చిన్నూరులో, 4 గురు లక్కిపెట్టిపేటలో అరెస్టయ్యారు. అరెస్టయినవారిలో శ్రీయుతులు అజ్జనరావు, కూర్మయ్య, వేమన్న, జగన్నాథంవున్నారు.

మహబూబునగరు జిల్లాలో శ్రీయుతులు రామిరెడ్డి, మసూద్ అలీ పటేల్. నరసింహారెడ్డి, పాండురంగారెడ్డి వై. అయ్యన్న రెడ్డి డి దామోదరరెడ్డి ఉన్నారు.

నల్లగొండ జిల్లాలో అరెస్టయినవారిలో శ్రీయుతులు రఘోత్తమరెడ్డి జిన్న రామిరెడ్డి, యం. యస్ కె. బాలకృష్ణారెడ్డి, జొన్నలగడ్డ రామిరెడ్డి ఉన్నారు.

వరంగల్ మున్సిపల్ ఛైర్మన్ కారుకు నిప్పు

ప్రత్యేక తెలంగాణా వాదులచే

హైదరాబాద్, ఏప్రిల్ 6

వరంగల్ పట్టణంలో నేడు వరంగల్ మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్ కారును ప్రత్యేక తెలంగాణా వాదులు తగులబెట్టారని నేడిక్కడ అధికారయుతంగా తెలియవచ్చింది.

హైదరాబాదులో పాత యం. యల్. ఎ. క్వార్టర్సు ప్రక్కనేవున్న పాలకేంద్రానికి ప్రత్యేక తెలంగాణావాదులు నిప్పుపెట్టగా తక్షణమే మంటలను అర్పివేయడం జరిగింది.

శ్రీ మాడపాటి రావుపై రాళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 6

ఆంధ్రమహాసభ నాయకులు శ్రీ మాడపాటి హనుమంతరావుకారుపై ప్రత్యేకతెలంగాణా విద్యార్థులు రాళ్ళురువ్వారు. ఆయన నివాసం వద్ద పోలీసురక్షణ ఏర్పాటు చెయ్యబడింది.

శ్రద్ధాంజలి

గత శుక్రవారం సికింద్రాబాదులోపోలీసు కాల్పుల్లో చనిపోయిన విద్యార్థులకు హైదరాబాదులో నేడు జరిగిన విద్యార్థుల, యువకుల సమావేశం శ్రద్ధాంజలి ఘటించింది.

ప్రత్యేక తెలంగాణా సాధనకు అన్ని త్యాగాలు చెయ్యడానికి సంసిద్ధతను తెలుపుతూ ప్రమాణం చేశారు.

పోలీసు కాల్పులను విమర్శిస్తూ, కానన సభ్యులు శ్రీపి నరసింగరావు ప్రసంగించారు, మృతులపట్ల గౌరవసూచకంగా సమావేశం 2 నిమిషాలు నిశబ్దం పాటించారు.

జనసంఘ్ కార్యకర్తల అరెస్టు

రాజభవనం ముందు

హైదరాబాద్, ఏప్రిల్ 6

నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తూ రాజభవనం ముందు ధర్నా చేస్తున్న 21 మంది జనసంఘ్ కార్యకర్తలను పోలీసులు నేడు కస్టడీలోకి తీసుకున్నారు వీరికి కానన మండలి సభ్యుడు, రాష్ట్రజనసంఘ్ అధ్యక్షుడు శ్రీ కె. యజ్ఞనారాయణ నాయకత్వం వహిస్తున్నారు

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని తెలంగాణా రక్షణలను అమలు చేయడంలో జరిగిన అవకతవకలను ఎరికీ లించే నిమిత్తం ఒక కేంద్ర ఉన్నతాధికార కమిషన్ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ వీరు రాజభవనంముందు ధర్నా చేస్తున్నారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయిదేశాయ్ జనసంఘ్ కార్యకర్తలను కల్సుకొన్నారు. తమ కోర్కెలు నెరవేరేవరకూ ప్రదర్శనలు చేయటం కొనసాగిస్తామని వారు గవర్నర్‌కు తెలియజేశారు.

కస్టడీలోకి తీసుకున్నవారిలో రాష్ట్ర జనసంఘ్ ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. చెనరాజ్ కూడా వున్నారు.

జనసంఘ్ కార్యకర్తలు ముందు రాజభవన్‌కు సమీపంలో ఇద్దరు ముగ్గురుగా చేరుకుని. తరువాత రాజభవన్ గేటు ముందు ప్రదర్శనలుచేసినినాదాలుఇవ్వడం ప్రారంభించారు. కార్యకర్తలు లోపలికి వెళ్ళకుండగా పోలీసులు అటకాయించారు. వీరు రోడ్డుపై బైఠాయింపు చేయగానే, పోలీసులు వీరిని కస్టడీలోకి తీసుకున్నారు.

1500 గ్రామాలలో మంచినీటి కొరత

ఉత్తరప్రదేశ్‌లో

లక్నో ఏప్రిల్ 6

ఉత్తరప్రదేశ్ ఏడు జిల్లాలలోని 1500 గ్రామాలలోని ప్రజలు తీవ్రమైన మంచినీటి కొరతను ఎదుర్కొంటున్నట్లు ఇక్కడ కందుతున్న అధికార వార్తలను బట్టి తెలుస్తోంది.

మంచినీటి కొరతను ఎదుర్కొంటున్న జిల్లాలో మిర్జాపూర్, ముజిరాపూర్, వారణాసి, బందా, ఝాన్సీ, జౌన్‌పూర్, అలహాబాద్. జిల్లాలున్నాయి

ఆ ప్రాంతాలనుంచి ప్రజలు తరలివస్తున్న వార్తలు కూడా ఇక్కడమనుందుతున్నాయి.

మంచినీటి వసతికై శాశ్వతిక ఏర్పాట్ల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రు 1.25 కోట్లు మంజూరు చేసింది.

205 బావుల మరమత్తు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.

పుజియాపూర్, గౌనపూర్ జిల్లాలో మంచి నీటి కొరత ఏర్పడడం ఇదే ప్రథమం. ఆ జిల్లాలోని బావులలో నీటిస్థాయి బాగా పడిపోతుందని అధికార వార్తలను బట్టి తెలుస్తోంది.

నదీ తీర ప్రాంతాలనుంచి కొరత ప్రాంతాలకు 195 కిలో మీటర్ల పొడుగున వంపు గొట్టాలను వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలి

డా॥ ఎం. నారాయణ ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 6

శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని కోరుతూ కృష్ణా జిల్లా సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యదర్శి డా. ఎం. నారాయణ ఒక పత్రికా ప్రకటన చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్యతకు నేటికీ ప్రభుత్వం పూర్తిగాఅడ్డు గోడలా నిలబడుతున్నదనీ. ఈ ప్రభుత్వంఅనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరివల్లనే సోదర భావంతో మెలగవలసిన ఆంధ్ర ప్రజల మధ్య వైరుధ్యం ఏర్పడిందనిఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

వెంటనే ప్రాంతీయ సంఘాన్ని చట్టబద్ధమైన అధికారం యివ్వటం, తెలంగాణా అభివృద్ధికోసం ప్రత్యేక ప్లానింగ్ కమిషన్ ఏర్పాటుచేసి, అసెంబ్లీ, పంచాయితీ అన్నీ రద్దుచేసి వెంటనే ఎన్నికలకు పూనుకోవటం ఒక్కటే ఈ సమస్యలకు పరిష్కార మార్గం కాలేదని ఆయన తన ప్రకటనలో వివరించారు.

శ్రీ మురారిజీ సింగపూర్ పయనం

బొంబాయి, ఏప్రిల్ 6

భారత ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నే డిక్కడనుంచి సింగపూర్ వెళ్ళారు.

ఆయన అగ్నేయాసియాలో 10 రోజుల పాటు పర్యటిస్తారు.

శంకరాచార్యపై పాట్నా కోర్టులో కేసు :

అస్పృశ్యతను బలపరుస్తూ ప్రసంగించినందుకు

పాట్నా, ఏప్రిల్ 6

అస్పృశ్యతను బలపరిచినందుకు పూరీ గోవర్ధనపీఠ శంకరాచార్యపైన, పాట్నా న్యాయకళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ వి. వి దేశపాండే పైన నేడు పాట్నాలోని స్థానిక న్యాయస్థానంలో అస్పృశ్యతా నివారణ చట్టం క్రింద కేసుపెట్టారు.

ఇక్కడ జరిగిన రెండవ అంతర్జాతీయ హిందూమత దర్శనమేళకన్ ప్రారంభోత్సవంలో మార్చి 27 న శంకరాచార్య చేసిన ప్రసంగం దేశంలో శాంతికి ఐక్యతకుప్రమాదకరంగా వుందని సమాజవాది యువజనసభ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ శివానంద తివారీ దాఖలుచేసిన ఫిర్యాదులో తెలియజేశారు.

శంకరాచార్య వెలిబుచ్చిన అభిప్రాయాలను బలపరచడంద్వారా, దేశపాండేకూడా చట్టాన్ని ధిక్కరించారని అన్నారు.

పై అంశంపై విచారణ జరిపి, మే 6 నాటికి నివేదించవలసిందిగా యస్. డి. ఓ. గజేంద్రప్రసాద్ పట్టణాన్ మేజిస్ట్రేటు శ్రీ యస్. యన్. నాహేసు యన్. డి. ఓ. కోరారు.

పూరీ శంకరాచార్య, శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్‌లు అస్పృశ్యతపైచేసినప్రకటనలను కాంగ్రెసుపార్టీ, కేంద్ర ప్రభుత్వంతమకు సంబంధంలేనట్లు పూడుకున్నందుకు ప్రజాసోషలిస్టు పార్టీ నేడు విమర్శించింది.

జగద్గురు శంకరాచార్య అస్పృశ్యతను బలపరుస్తూ ఇటీవల పాట్నాలో చేసిన ప్రసంగాన్ని ఉత్తరప్రదేశ్ జనసంఘ అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ మాన్ సింగ్ వర్మా ఏన్న విమర్శించారు ప్రజలు అటువంటి ప్రసంగాలను సహించరని ఆయన హెచ్చరించారు.

హిందూ మత నాయకులకు జగ్‌జీవన్‌రామ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

అస్పృశ్యత విషయంపై పూరీ శంకరాచార్య అభిప్రాయాలతో హిందువులలోని మత నాయకులుఏకీభవించకపోతేహిందూసమాజంలో తమ స్థితి యేమిటో హరిజనులు తెలిసి ఆలోచించుకోవలసి వుంటుందని కేంద్ర ఆహారమంత్రి జగజీవన్‌రామ్ నేడిక్కడన్నారు

తన 61 వ జన్మదినోత్సవ సందర్భంగా ఢిల్లీ పౌరులు ఏర్పాటుచేసిన సన్మానంలో ప్రసంగిస్తూ యీ హెచ్చరిక చేశారు.

సభకు లోక్ సభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

అస్పృశ్యులు యింకా వివిధ సాంఘిక వివక్షతలు అనుభవిస్తున్నారని అన్నారు.

పాట్నాలో పూరీ శంకరాచార్య చేసిన ప్రకటన విచారకరమైనదిగా వుందనిఅన్నారు.

హిందూజాతి పునరుజ్జీవన ఆవశ్యకత

శ్రీ నందా పిలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

హిందూజాతి పునరుజ్జీవానికి అవసరమైన క్రమాలను ఏర్పరచేందుకు వివిధసమస్యలను పరిశీలించేందుకు

మహాసభలో ఒక అభిప్రాయానికి రావలసిందిగా మాజీ హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఋషులకు, సంఘ సంస్కర్తలకు. హిందూమతంలో ప్రసిద్ధులైన వారికి విజ్ఞప్తి చేశారు.

అస్పృశ్యతపై పూరీశంకరాచార్య ప్రకటనను ఎత్తిచూపి అలాంటి మహాసభ అత్యవసరమని ఆయన అన్నారు.

లోక్‌సభలో అన్ని పక్షాల సభ్యుల పేరు పేర్కొనుచూ పూరీ శంకరాచార్య ప్రకటనకు తాను చాలా బాధపడ్డానని ఆయన తెలిపారు.

అత్మగౌరవాన్ని అనేక మంది హిందువుల మనోభావాలను శంకరాచార్య గాయపరిచారని అన్నారు.

హరిజన ప్రవేశం అస్పృశ్యతా నివారణకు సంబంధించిన సమస్యను మహాత్మా గాంధీ చేపట్టినపుడు శాస్త్రాలలోని వ్యాఖ్యానాలను ఆధారం ఉపహరించారని శ్రీ నందా తెలిపారు.

ప్రస్తుతం ఉన్నన్నమైన సవాలును ఎదుర్కొవాల్సిన పరిస్థితి వచ్చింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా హిందూమతం ఎప్పుడూ సర్దుబాట్లు చేసుకుంటూ వచ్చిందని ఆయన అన్నారు.

వినాశకరమైన అస్పృశ్యతా సిద్ధాంతాన్ని ఇక అనుమతించకూడదని శ్రీ నందా చెప్పారు.

శంకరాచార్యను ఖండిస్తూ 4 వేల మంది ప్రదర్శన

మద్రాసు, ఏప్రిల్ 6

అస్పృశ్యతను సమర్థిస్తూ ఇటీవల పాట్నాలో పూరీ శంకరాచార్య చేసిన ప్రకటనను ఖండిస్తూ నేడిక్కడ 4 వేల మంది యువజన కాంగ్రెసుకుచెందిన వారు ప్రదర్శన జరిపారు.

యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ కె. ఆనందన్ ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

పూరీ శంకరాచార్యుడు అరెస్టుచేయాలని, భారతీయ ఐక్యత జిందాబాద్ అని ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

ఉన్నతస్థాయి సమావేశ ప్రయోజనం?

శ్రీ చెన్నారెడ్డి సందేహం

హైదరాబాద్, ఏప్రిల్ 6

ప్రత్యేక తెలంగాణా ఆందోళనకు సంబంధించి పెద్దయెత్తున అరెస్టులు సాగిస్తుండటంవలన రాష్ట్రంలో యేర్పడిన ఉద్రిక్తతదృష్ట్యా ఏప్రిల్ 10 న ప్రధాని యేర్పాటుచేసే ఉన్నతస్థాయి సమావేశం వలన ప్రయోజనం ఉంటుందా? అని మాజీ కేంద్రమంత్రి శ్రీ యం. చెన్నారెడ్డి నేడిక్కడ తన ఆందోళనను వ్యక్తంచేశారు.

ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల మధ్య సద్భావాన్ని, సమైక్యతా వాతావరణాన్ని సృష్టించడం ఉన్నత స్థాయి సమావేశం ఉద్దేశమని ఆయన చెప్పారు.

ఈ అరెస్టులు అలాంటి సద్భావ వాతావరణాన్ని సృష్టించడానికి దీటా తోడ్పడతాయో తాను అర్థం చేసుకోలేకుండా ఉన్నాను అని అన్నారు.

తర్వలు జరగబోయే సమయంలో కొంతమంది కానన సభ్యులు, సమితి అధ్యక్షులు, విద్యార్థులు. ప్రాతిశేయులతో సహా తెలంగాణా ఉద్యమానికి సంబంధించిన వారిని పెద్దయెత్తున అరెస్టు చేయడం విచారకరమని ఆయన తెలిపారు.

నేటి పాయంత్రం జరుగనున్న సమావేశంలో తాను తెలంగాణా ప్రజాసమితి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కానన సభ్యులను కలుసుకొని పంచాదిపంచులు జరుపుతానని, ప్రతిపాదించిన తర్వలకు సంబంధించి అన్ని అంశాలను చర్చించి తుది నిర్ణయం తీసుకుంటానని చెప్పారు.

శ్రీ చెన్నారెడ్డి అభిప్రాయాలతో తాము కూడ ఏకీభవిస్తున్నామని శ్రీయుతులు కొండా లక్ష్మణ్, కె. వెంకట్రావులు ప్రకటించారు.

గుత్త పెట్టుబడిదారులకు ప్రభుత్వం అప్పగించాలట!

రాజాజీ ఉచిత సలహా; ప్రభుత్వం 'సన్యాసం' పుచ్చుకోవాలనిసూచన

మద్రాసు, ఏప్రిల్ 5

దేశ వ్యవహారాలు నడిపించడానికి సమర్థులైన కొందరి వ్యక్తులతో గూడిన సంస్థకు బాధ్యతలను స్వచ్ఛందంగా యివ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి నేడు సూచించారు.

స్వతంత్రపార్టీ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన పాకిస్తాన్‌లో జరిగినట్లుగా సైనిక ప్రభుత్వం రాకముందే మార్పు రావాలని అనుకొంటున్నానని ప్రజలకు ప్రభుత్వం సంతృప్తి పరచలేకపోయినందువల్ల పాకిస్తాన్ పరిస్థితి తారాస్థాయికి పోయిందని అన్నారు.

ప్రభుత్వం 'సన్యాసం' తీసుకోవలసిందిగా సలహాయిచ్చారు.

ప్రస్తుత ప్రభుత్వం తాను చేయవలసిన పనిలో విఫలమైనదనీ మొత్తంమీద ప్రజా విశ్వాసం కోల్పోయిందనీ కాబట్టి మార్పు రావాలని అన్నారు.

దేశంలో సమర్థులైనవారు వున్నారనీ వారిలో అనేకమందికంపెనీల మేనేజ్‌మెంటు బోర్డులలో వున్నారని అన్నారు.

వీరు దేశ వ్యవహారాలను చక్కగా సరిదిద్ది నడిపించగలరని అన్నారు.

యు. పి. పాఠశాలల్లో నిర్బంధంగా దక్షిణ భారతీయ భాష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

వచ్చే విద్యాసంవత్సరం జూలై నుండి ఉత్తరప్రదేశ్ పాఠశాలల్లో 6 నుంచి 8 వ తరగతివరకు విద్యార్థులు నిర్బంధంగా దక్షిణ భారతీయ భాషలలో ఒక భాషను నిర్బంధంగా అభ్యసించవలసి ఉంటుంది

తమిళం తెలుగు, మళయాళం, కన్నడం, బెంగాలీ భాషలను అభ్యసించడానికి రాష్ట్రంలో సదుపాయాలను చేహర్పాటు.

ఉత్తరప్రదేశ్ విద్యామంత్రి డా. రాంలాల్ సహాయ్ నేడిక్కడ పాఠశాలల పాఠ్యగ్రంథాల జాతీయ బోర్డు సమావేశంలో ప్రకటన చేశారు.

జాతీయ సమైకత ఉద్యమానికి కవచంగా ఉండేందుకు తమ రాష్ట్రం ఉత్సుకతలో నున్నదని, తాము తీసుకున్న ఈ చర్య లక్ష్య సాధనకు తోడ్పడుతుందని ఆయన అన్నారు.

చండీఘర్ భవితవ్యంపై తీర్పు అవశ్యం

ప్రధానికి పంజాబ్ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

జాప్యం లేకుండా చండీఘర్ భవిష్యంపై ప్రధాని తన మధ్యవర్తిత్వ తీర్పును యివ్వాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ నేడిక్కడ విజ్ఞప్తిచేశారు.

మధ్యవర్తిత్వ తీర్పుకు వంజాబ్ ప్రభుత్వం కట్టుబడివుంటుంది మధ్యవర్తిత్వ తీర్పును హరియాణా, హర్యానా ప్రభుత్వాలు ఆమోదించాలనేది తప్పనిసరి అని శ్రీ గురనాంసింగ్ అన్నారు

చండీఘర్ ప్రశ్నలో 9 వ కాలం నుండీ మాట్లాడుతూనని చెపుతూ రెఫరండం ప్రతిపాదనను ఆయన తిరస్కరించారు.

నిమ్న హర్యాణా భూమి డిమాండుకు బలం లేదని ఆయన చెప్పారు.

పాఠ్యగ్రంథాల్లో మత, చారిత్రక అంశాలు

కేంద్రం మార్గదర్శక సూత్రాలను రూపొందించాలని నిపుణుల కమిటీ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

బాలబాలికల నుద్దేశించి వ్రాయబడే పాఠ్యగ్రంథాల రచయితలు,సంకలనకర్తలు, సమీక్షకులుమత,చారిత్రకఅంశాలను ఎంచుకోటంలో అవలంబింపవలసిన మార్గదర్శక సూత్రాలను భారత ప్రభుత్వం నిర్దేశించటం అవసరమని పాఠ్యగ్రంథ ప్రచురణకు సంబంధించిన నిపుణుల సంఘం ఉద్ఘాటించింది.

లౌకిక రాజ్యానికి అనుగుణమైన పాఠ్యగ్రంథాలను తయారు చెయ్యడంలో అవలంబించవలసిన సూత్రాల విషయంలో సూచనలు చేసేందుకుగాను ఆచార్య కె. బి. సైదాయిన్ అధ్యక్షతన నియమించబడిన సప్తసభ్య కమిటీ తయారు చేసిన నివేదికనే డిక్కడ విడుదల చేయబడింది.

రాష్ట్రాల సహకారంతో, కేంద్రప్రభుత్వం పాఠ్యగ్రంథ రచయితలు, సమీక్షకులు, సంకలనకర్తలు, మత, చారిత్రక విషయాలను పాఠ్యగ్రంథాల్లో పొందుపరచే విషయంలో అవలంబింపవలసిన ఆదేశసూత్రాలను నిర్ద్వంద్వంగాను, విస్పష్టంగాను నిర్వచించాలని ఆనప్తసభ్య సంఘ నివేదిక పేర్కొంది.

'పాఠ్యగ్రంథాల్లో మతం' అనే అంశాన్ని పేర్కొని, ప్రాంతీయభాషా విద్యార్థులకు ప్రాంతీయ భాషను కట్టు దిట్టంగా నేర్పటం అవసరమనీ. అయితే భారతదేశ పరిస్థితి బట్టి ప్రాంతీయ భాషలకు హిందుమంతోను, యితర మతాలతోను సన్నిహిత సంబంధంగల పురాణ, కథలకూ మత భావాలకూ సన్నిహిత సంబంధాలున్నాయనీ కమిటీ అభిప్రాయ పడింది.

అటువంటి సాహిత్యాన్ని యువతరానికి దూరం చెయ్యడమంటే మహత్తరమైన సాహిత్య సంపదను దూరంచేసి, వారి మనస్సులు పూర్ణంగా వికసించకుండా చెయ్యటమేనని కమిటీ అభిప్రాయ పడింది. తమ మతాన్ని గురించీ. యితర మతాలను గురించి విద్యార్థులు తెలుసుకోవడం అవసరం.

పాఠ్యగ్రంథాల్లో యివ్వబడే మతసంబంధమైన అంశాలు మతాంధ సంబంధించిన పిచ్చివాదాన్ని మాత్రమే యివ్వాలి. అంతేగాని దూషణ, భూషణలకు పూనుకోరాదు.

పాఠ్యగ్రంథాలు భాగ పొందులైన ప్రస్తుత విద్యార్థులలో జాతీయ సమైక్యతా భావాలూ, ప్రగతిశీల దృక్పథాన్నీ పెంపొందించేలా ప్రభుత్వం చూడాలి. మనమహాజంలో దురదృష్టవశాత్తు యీ నాటికీ ప్రబలంగా వున్న అత్యుపయ నిరోధక, మౌఢ్యాలీ, సంకుచిత భావాలను నిరోధించటానికి యిదొక్కటే మార్గం.

మార్గదర్శక సూత్రాలను రూపొందించడంతోపాటు, రాష్ట్రాలు తమ తమ పాఠ్యగ్రంథాలను తయారు చేసుకొనే కార్యక్రమంలో సమానాలుగా ఉండుకునేందుకు వీలుగా కేంద్ర సమూనా పాఠ్యగ్రంథాలను, పాఠాలను తయారుచేయించి, పంచాలని కమిటీ సూచించింది.

అధునిక పాఠ్యగ్రంథాలను తయారు చెయ్యడంలోను, పాఠ్యగ్రంథ రచయితలకు శిక్షణ గడపటంలోను యింకను ముందే సమగ్రమైయున్న విద్యావిషయక పరిశోధనకు, శిక్షణకు సంబంధించిన జాతీయ సమితి యీ దార్యతను చేపట్టాలని కూడా ఆ నివేదిక సూచించింది.

మార్క్సిస్టు, లెనినిస్టు వ్యతిరేక పార్టీగా మావో ముఠా

—మాస్కో రేడియో విమర్శ

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 6

చైనా కమ్యూనిస్టుపార్టీ పేరున మార్క్సిస్టు - లెనినిస్టు పంథాకు పూర్తిగా విభిన్నమైనపార్టీ ఒకటి చైనాలో స్థాపింపబడిందని మాస్కో రేడియో నిన్న ప్రకటించింది.

చైనా కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభ కార్యకలాపాలపై వ్యాఖ్యానిస్తూ, మావోసేటుంగ్ చైనా కమ్యూనిస్టుపార్టీని మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీగాకాక, తన నియంతృత్వ పాలనకొక రాజకీయసాధనంగా చెయ్య ప్రయత్నిస్తున్నారని మాస్కో రేడియో తన చైనా భాషాప్రసారం పేర్కొంది.

9 వ మహాసభ రూపొందించిన చైనా కమ్యూనిస్టుపార్టీ విధానం కేంద్రీకృత ప్రజాస్వామ్యంపై కాక కేంద్రీకృత రూపా నియంతృత్వ సూత్రంపై ఆధారపడి నూతనం చేయబడిందని మాస్కో రేడియో పేర్కొంది

చైనా కమ్యూనిస్టు పార్టీకి ఛైర్మన్ మావో శాశ్వత అధ్యక్షుడుగా నియమించబడ్డారనికూడా ఆ వార్త తెలియజేసింది.

చైనా పత్రికల మౌనం

టోక్యో, ఏప్రిల్ 6

6 రోజులపాటు జరిగిన చైనాకమ్యూనిస్టు పార్టీ మహాసభ కార్యకలాపాలపై చైనా సిన్‌హ్వా వార్తాసంస్థ, పెకింగ్ రేడియోలు నిన్న మౌనం వహించాయి.

అయితే మహాసభకు మావో పీఠిత సింహాసం. న్యూజిలాండ్ కమ్యూనిస్టు పార్టీలనుండి. గినీ దెమోక్రటిక్ పార్టీనుండి, అల్బానియా (దక్షిణాఫ్రికా ఇయాన్ ఆఫ్రికనిస్ట్ పార్టీనుండి సందేశాలు వచ్చాయనిమాత్రం నికిప్పో వార్తాసంస్థ, చైనా రేడియో ప్రకటించాయి.

చౌ.ఎన్ - లై నిష్క్రమణ?

బెల్గ్రేడ్, ఏప్రిల్ 6

పార్టీ మహాసభ మొదటి రోజున పార్టీ

(మిగతా 3 వ పేజీలో)

ఖమ్మంలో అఖిలపక్ష సదస్సు; బహిరంగసభ

ఖమ్మం, ఏప్రిల్ 6

రాష్ట్ర సమైక్యతాసాధన నిమిత్తం ఈనెల 8 వ తేదీ పగలు 12 గంటలకు స్థానిక వెంకటలక్ష్మీటాకీస్‌లో అఖిలపక్ష పార్టీల సదస్సు జరుగుతుంది.

రాత్రి 8 గంటలకు బహిరంగసభ జరుగుతుంది.

అధ్యక్షులు : శ్రీ చిర్రావూరి లక్ష్మీనరసయ్య (ఖమ్మం పురపాలకసంఘ అధ్యక్షులు). ఉపన్యాసకులు : శ్రీ రావి నారాయణరెడ్డి (రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు) శ్రీ భీమిరెడ్డి నర్సింహారెడ్డి (కానన సభ కమ్యూనిస్టు (మార్క్సిస్టు) ప్రతిపక్ష నాయకులు). శ్రీ సి. హెచ్ జంగారెడ్డి. ఎం. ఎల్. ఏ (వరంగల్ జిల్లా జనసంఘ అధ్యక్షులు), శ్రీ హీరాలాల్ మోదీయా. ఎం.ఎల్.సీ. (ఖమ్మంజిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు) ఇంకా శ్రీయుతులు మహమ్మద్ రజబ్ అలీ, మాదిరాజు రాంకిషన్‌రావు కొమరగిరి నారాయణరావు, సర్వదేవభట్ల రామనాథం, నల్లమల గిరిప్రసాదరావు, నందూరి ప్రసాదరావు, యల్. యస్. రాజుగారలు కూడా

విశాలాంధ్ర

1969 ఏప్రిల్ 7 సోమవారం

మంత్రివర్గాన్ని తొలగిస్తేనే తెలంగాణా సమస్య పరిష్కారం

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డి ఉద్ఘాటన

గౌరవనీయులైన అధ్యక్షా!

మనకిని చెడ్డరోజులు. ప్రత్యేకంగా, భారత దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రోద్యమానికి ముందుండి పోరిన నాల్గుకోట్ల ఆంధ్రప్రజల ప్రతినిధులమైన మాకివి చాల విషాదకరమైన రోజులు. ఈ పవిత్రమైన సభలో మేము అవమానభరిత హృదయాలతో నిలచి మా ఆంధ్రదేశం చిన్నాభిన్నమయ్యే ప్రమాదాన్ని గురించి మాట్లాడవలసి వచ్చింది. ఆంధ్ర ప్రాంతంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ, తెలంగాణా ప్రాంతంలో ఫ్యూడల్ నిరంకుశత్వానికి, నైజాముకూ వ్యతిరేకంగానూ, భుజం భుజం కలిపి పోరాడి, దాదాపుండి ప్రాణత్యాగాలుచేసి, 1956 లో ఉభయప్రాంతాలనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా నిర్మించడానికి కారకులైన యోధులకు సహదయులుగా ఉన్నవాళ్ళకిని అత్యంత విషాదకరమైన విషయం.

అధ్యక్షా! మీకు తెలుసు! ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి చాల పూర్వం నుంచే మేము విశాలాంధ్ర నిర్మాణంకోసం ఆందోళనచేస్తూ వచ్చాం. "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" అనే పుస్తకాన్నికూడా ప్రచురించాం. మరి యిప్పటి పరిస్థితేమిటో? 1956 నుంచే అధికారం నిర్వహిస్తూ వచ్చినవాళ్లు విశాలాంధ్ర పునాదులనే దెబ్బగొడ్తున్నారు. ఇది విచారకరమే కాదు, భయానకం కూడా.

నేటి యీ పరిస్థితి నాకు 1947 నాటి దేశ విభజనలోఅలనూ, ఇటీవల బొంబాయిలో శివసేన దురాగతాలనూ గుర్తుకు తెస్తున్నది. అయితే నేటి ఆంధ్రప్రదేశ్‌లోని కల్లోలం దేశ విభజన నాటికల్లోలాల కన్నా ఒక విషయంలో ఎక్కువ భయంకరంగా ఉన్నది. 1947 నాటి కల్లోలకూ ఎంత దూరంగా, ఎంత అవాస్తవికమైనదైనా మౌఢ్యాలమీద ఆధారపడిన కారణమేదో ఒకటి ఉన్నదని అంగీకరించ వచ్చును. ఆ కారణాలను బ్రిటిష్ సామ్రాజ్య వాదం ఉపయోగించుకున్నది. అలాగే బొంబాయిలో శివసేన దురాగతాలకు కారణంగా మహారాష్ట్రీయుల ద్వేషాలనుకెరట్టగొట్టారు. కాని ఆంధ్ర తెలంగాణాప్రాంతాల కల్లోలానికి కారణమేమున్నది? ఉభయ ప్రాంతాల వారూ ఒకేభాష మాట్లాడతారు. ఒకే సంస్కృతికి చెందినవారు. శ్రీ యం. ఎస్. రెడ్డి:— "అదే హోంమంత్రిని ఆందోళన వదుతున్నది.

శ్రీ ఈశ్వరరెడ్డి: అయినప్పటికీ, అన్నదమ్ములు పరస్పరం ఏవగించుకుంటున్నారు. అన్నదమ్ములు ఒకరినొకరు దండుకుంటున్నారు. లూటీలు, గృహదహనాలు బస్సులను రైళ్లేస్టేషన్లను తగలబెట్టడం ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడం పెరిగిపోతున్నది. ఎందుకు? ఇలా జరుగుతున్నది? ఇన్నాళ్ళనుంచీ అధికారంలో ఉన్న ప్రభుత్వం చేసిన బ్రహ్మాండమైన తప్పిదమే తెలంగాణాలో అల్లుకుంటున్న యీ ద్రాతృ ద్వేషానలానికి కారణం.

పెద్దమనుషుల ఒప్పందానికి తిలోదకాలు

1956 లో ఉభయ ప్రాంతాలకు చెందిన కాంగ్రెసు నాయకులే వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణా ప్రయోజనాలను కాపాడటానికి ఒక పెద్దమనిషి ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఏన్నెండేండ్ల కాలంలో ఈ పెద్దమనిషి ఒప్పందంలోని హామీలను చిత్తశుద్ధిగా, మనస్ఫూర్తిగా, ఫలప్రదంగా అమలుపరచకపోయిందీ ఇప్పుడున్న యీ ఉభయ ప్రాంతాల కాంగ్రెస్‌వాడలే

నేటి పరిస్థితిలోని చిత్రమేమంటే ప్రతిపక్షానికి చెందిన మేము అధికారంలో ఉన్న కాంగ్రెసు నాయకులను మీ యిల్లు తక్కబెట్టుకొమ్మని, మీరు పరస్పరంగా కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలుపరచమనీ కోరవలసివస్తున్నది

మీ యిబ్బందిని మేము ఉపయోగించుకుందామను కోవలేదు రాష్ట్రం యొక్క ఐక్యతకొరకు, సమగ్రత కొరకు మిమ్మల్ని అడుగుతున్నాం: ఆ ఒప్పందాన్ని ప్రత్యక్షరం ఎందుకు అమలు పరచలేదు?

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత రాష్ట్ర మంత్రివర్గంమీద ఏమాత్రంవిశ్వాసం లేదు కాబట్టి, బ్రహ్మానందరెడ్డి నాయకత్వానగల మంత్రివర్గాన్ని మార్చకపోతే, తెలంగాణా ప్రజలలో తిరిగి నమ్మకం ఏర్పడదని, అందువల్ల ఆయనను తొలగించి తెలంగాణా వ్యక్తినిముఖ్యమంత్రిని చేయాలనిఇటీవలలోక్‌సభలోరాష్ట్రపరిస్థితిపై జరిగిన చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వై.ఈశ్వరరెడ్డి కోరారు.

[శ్రీ రెడ్డి ప్రసంగం పూర్తి పాఠాన్ని ఈ రోజు ప్రచురిస్తున్నాం.—సం]

తెలంగాణా మిగులు నిధులను మీరు సక్రమంగా ఉపయోగించ లేదని లలిత కుమార్ నిష్పేధిక లేల్పిచేసింది. అలాగే తెలంగాణాకు అనేక అన్యాయాలు జరిగినవి. ఒప్పందంలో ఉన్న ముఖ్యమంత్రి నియామకానికి సంబంధించిన నిర్దేశం కూడా రెండేళ్ళ కాలం మాత్రమే అమలు జరిగింది. ఆ సాంప్రదాయాన్ని కొనసాగించినందువల్ల నష్టమేమీ లేదుకదా! మరో తెలంగాణా ప్రాంత సభ్యుడు ఉప ముఖ్యమంత్రిగా ఉండేవాడు ఒకవేళ ఒప్పందంలో ఆ అంశం లోపించియున్నప్పటికీ ముఖ్యమంత్రిగారు తన తెలంగాణా సహచరుణ్ణి ఉప ముఖ్యమంత్రిగా చేసుకుని యున్నట్లైతే రెండు ప్రాంతాల భావ సమైక్యతకు కొంత తోడ్పడి యుండేది. ఈ మాత్రం కూడా నిరాకరించబడ్డది.

ఇంతేకాదు - ఆంధ్ర ప్రాంతీయులైన ఉన్నతోద్యోగులూ తెలంకాణా ప్రాంతంలో యిటీవల చాలా భూములు కొన్న ఆంధ్ర ప్రాంతీయ భూస్వాములూ తాదధికులమని ప్రదర్శిస్తూన్న గర్విష్ఠితనమూ, అర్థికంగానూ సాంస్కృతికంగానూ వెనుకబడియున్న తెలంగాణా ప్రజలను న్యూనంగా చూస్తూండటం పరిస్థితిని కొంత తీవ్రం చేసినవి. రక్షణలను అమలు జరపమని చేసే ఆందోళనే ప్రత్యేక తెలంగాణా ఆందోళనగా మారిందంటే ప్రస్తుత మంత్రివర్గంలో విశ్వాసం అంతగా పోయిందన్నాయి వాళ్ళ ఆర్థికాభివృద్ధికి కృషి చేయలేదు సరికదా, ఈ విధమైన దుర్గర్వప్రదర్శన పరిస్థితిని మరింత విషమింపచేసింది.

తెలంగాణా నిధుల ఖర్చు పర్యవేక్షణకు ప్రత్యేక మంత్రి

నేను వివరాల్లోకి పోవ్వదలేదు. వ్యవహారాన్ని తక్కబెట్టడం ఎలా? మొదట తెలంగాణా మిగులు నిధులు ఇప్పుడు 34 కోట్లమేరకు ప్రకటించబడ్డది. మరో 30 కోట్లో, 20 కోట్లో ప్రకటించ బడవలసి యున్నది. ఈ మొత్తాన్ని రాగల ఐదేళ్ళలో తెలంగాణా ప్రాంతానికే ప్రాంతీయ కమిటీ ప్రతిపాదనలనూ, నిర్ణయాలనూ అనుసరించి ఖర్చు చేయాలి. అలాగే సాధ్యమయ్యేదే తెలంగాణా మిగులు నిధులను కూడా ప్రాంతీయ కమిటీ నిర్ణయాల మేరకు తెలంగాణా ప్రాంతంలోనే ఖర్చు చేయాలి.

ఈ నిర్ణయాలన్నీ ఎలా అమలుచేయ బడుతున్నవో పర్యవేక్షించేందుకు ఒక తెలంగాణా ప్రాంతీయుడైన మంత్రిని నేటాయించి, ఆయనకు సహాయంగా ఒక కార్యదర్శినీ, తగిన సిబ్బందినీ నియమించాలి. ఎక్కౌంటెంటు జనరల్ కార్యాలయంలో నిధి కేటాయింపులు సరిగా ఖర్చుపెట్ట బడుతున్నవా? లేదా? అని అన్ని వ్యవహారాలనూ తనిఖీ చేసేందుకు ఒక ప్రత్యేకమైన ఆడిట్ బృందాన్ని ఏర్పాటుచేయాలి.

మద్యనిషేధం రద్దుచేయాలి

మా ముఖ్యమంత్రి ప్రతి తెలంగాణా జిల్లాకూ ఒక్కొక్క కోటి రూపాయలు అదనంగా ఖర్చు చేస్తానని వాగ్దానం చేస్తున్నాడు. కాని "దబ్బెక్కడున్నది?" ప్రశ్నిస్తుగుతున్నారు కేంద్ర ప్రభుత్వ ఇవ్వడంలేదు. రాష్ట్ర ప్రభుత్వమూ దివాళా ప్రస్థితిలో ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఓవర్ డ్రాఫ్టులను అనుమతించడంలేదు. డబ్బు లేదు. ఈ మద్యనిషేధం తమాషాను యెత్తివేయడం తప్పకుండా జరగాలి గడచిన 12 యేళ్ళలోనూఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధం మూలంగా రు. 240 కోట్ల రూపాయలఆదాయం పోగొట్టుకున్నది. మద్య నిషేధమున్న ప్రాంతంలో రు. 240 కోట్లు నష్టం వస్తే మద్య నిషేధం అమలుపరచబడని ప్రాంతంలో యేటా ఒడ్జెటులో మిగులు యేర్పడుతున్నది. ఇంతకాలం వాడుకున్న యీ మిగులు నిధిని దాకీగా ఇప్పుడు చెల్లించాల్సి ఉంది. కాబట్టి కాంగ్రెసు పార్టీ రాష్ట్ర ప్రభుత్వం మద్య నిషేధాన్ని రద్దుచేసేందుకు అనుమతించాలి. లేదా కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయంచేసి తెలంగాణా మిగులు నిధుల బాకీతెల్లించడానికి సాయపడాలి.

మంత్రివర్గం మారాలి

కాని ఆర్థికాభివృద్ధి సమస్యను యెలా పరిష్కరించాలి? కొన్ని వ్యవస్థాత్మకమైన మార్పులు రావాలి. ప్రస్తుత మంత్రివర్గ మంటే అనుమానాలు ప్రబలియున్నవి కాబట్టి, విశ్వాసం లేదుకాబట్టి ఈ మంత్రివర్గం చెప్పినదాన్నో ప్రజలకు నమ్మకం కుదరడంలేదు. అందువల్ల ఏది చేయాలన్నా ముందు ప్రభుత్వం మారాలి. రాష్ట్ర శ్రేయస్సుదృష్ట్యా ప్రస్తుత ముఖ్యమంత్రిని వదలినంతనే పైదొంగేందుకు ఒప్పందాలు. ఒక తెలంగాణా వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయాలి. అది కొంత సామరస్యానికి దోహదమిస్తుంది. శ్రీ వెంకట సుబ్బయ్యగారు మా అనుభవాన్ని పరికించుకు తెలియజెప్పారు. ప్రత్యేకాంధ్రరాష్ట్ర మేర్పడ్డప్పుడు రాయలసీమ ప్రాంతీయులైన సంజీవరెడ్డి ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు. అతను ప్రత్యేకంగా రాయలసీమ కేమీ చేయకపోయినప్పటికీ రాయలసీమ కోస్తా జిల్లాల ప్రజలమధ్య భావ సమైక్యత యేర్పడటానికి కొంత దోహదకారియైనది అందువల్ల ఒక తెలంగాణా ప్రాంతీయుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నాయకుడు కావాలి. బ్రహ్మానందరెడ్డి పైదొంగేందుకు ఒప్పందాలి అలా జరగకపోతే కేంద్ర ప్రభుత్వమూ, కాంగ్రెసుపార్టీ, అందరూ కలసి అలా జరిగేటు తగిన దర్యాప్తు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డది బ్రహ్మానందరెడ్డిగారి కోసంకాదు. ప్రజల కోసం యేర్పడ్డది.

ఆంధ్రప్రదేశ్‌ను విడగొట్టినందువల్ల భారతదేశం మొత్తానికి దాని దుష్ఫలితా లెగ్రాకుతాయని ప్రధాన మంత్రి చెప్పినట్లు విన్నాం. అటువంటి విషయం ఆమెకు కలిగినందుకు సంతోషిస్తున్నాను. కాని ఐక్యత కావాలనీ, సమగ్రత కాపాడబడాలనీ జనం చేస్తూ వాటిని సాధించడానికేమీ చేయకుండా వుంటే ప్రయోజనమేమిటి? ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని ముఠా కుమ్ములాటలకు వెరచి రాజకీయ నిర్ణయాలను చేయలేక పోతే, అది చేతకాక మిలిటరీ పరిష్కారం చేయదలచితే మేం నాగనిన్నమ్ము' ఇదిమాత్రం అర్థం చేసుకోవాలి. ఆంధ్ర తెలంగాణా ప్రాంతప్రజలందరూ అక్కడ సైన్యాన్ని దింపడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ సమస్యను మీరు తీవ్రంగా ఆలోచించాలి. పేర్పాటు జరగకుండా నిరోధించాలి. కేంద్రప్రభుత్వం ఐక్యం చేసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ కోసమేకాకుండా యావద్భారతదేశం కోసమూ ఆంధ్రప్రదేశ్‌ను ఐక్యంగా అట్టేపెట్టాలని కోరుతున్నాను

ఆంధ్రనుంచి విడిపోతే తెలంగాణాకే ప్రమాదం

23 మంది పెద్దల విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 6

తెలంగాణా ప్రాంతం, ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోతే తెలంగాణాలో ఇప్పుడున్న వెనుకబడినతనం, నిరుద్యోగం, దారిద్ర్యం మరీ ఎక్కువ కాగలవని, అందువల్ల ప్రస్తుత సమస్యను విశాలదృష్టితో జాతీయ దృక్పథంతో పరిశీలించాలని 23 మంది డాక్టర్లు, అడ్వకేట్లు, యూనివర్సిటీ, కళాశాలల అధ్యాపకులు నేడొక పత్రికా ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో ప్రస్తుత ఆందోళనకు ప్రధాన కారణం 1956 లో కుదిరిన పెద్దల ఒప్పందంలో హామీలు అమలుజరపకపోవడమేనని వారా ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వారు డాక్టర్ యన్. ఆంజనేయులు, డాక్టర్ యన్. యాదగిరిరెడ్డి, డాక్టర్ పి. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ పి. నాగభూషణం, డాక్టర్ టి. శ్రీపతిరావు, శ్రీ ఎం. శత్రుఘ్ని, శ్రీ పి ఆర్. రామమోహన్‌రావు, డాక్టర్ బి నరసింహులు, డాక్టర్ కె టి. నెట్టి, డాక్టర్ యం. ఆర్. రాజు, డాక్టర్ ఎ. వి. యల్. నరసింహారావు, శ్రీ యం. వి. సుబ్బారావు, శ్రీ ఎన్. మన్ మోహన్‌రాజు, డాక్టర్ కె నరసింహారావు శ్రీ వై. జి జయరాం, డాక్టర్ వి ఎస్. యన్. మూర్తి, శ్రీ ఎన్. ఇన్నయ్య డాక్టర్ వి. పార్థసారథి డాక్టర్ ఎస్. ప్రసాద్, శ్రీ పి. సత్యనారాయణ, డాక్టర్ డి యన్. రాజు, డాక్టర్. డి. యన్. మూర్తి డాక్టర్ టి. వి. రాజు

లోగడ జరిగిన అన్యాయాలు మున్ముందు జరగకుండా చూడడానికి ప్రజలలో ఒక ఉద్యమాన్ని కొనసాగించడం అవసరమని వారు పేర్కొన్నారు.

పెద్దమనుషుల ఒప్పందంలో హామీలు ఇకనుంచి పూర్తిగా అమలుజరపడానికి ఈ సమస్యను పరిశీలించడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి నాయకత్వాన ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని వారు కోరారు.

సల్గొండ విద్యార్థుల ప్రకటన

సల్గొండ, ఏప్రిల్ 6

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు కోరుతూ జరుగుతున్న ఆందోళనను విరమిస్తూ తెలంగాణావారి కోరికలను రాష్ట్ర ప్రభుత్వ హామీలను నెరవేర్చుటకు రాజ్యాంగ సవరణ రీత్యా అగు పద్ధతి గైకొనాలనికేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కాలేజీలబోడ్గ్రీ తరగతులు చదువుతున్న పదమూడు మంది విద్యార్థులు నేడొక సంయుక్త ప్రకటన చేశారు.

ఈ సంయుక్త ప్రకటనపై శ్రీయుతులు వి. సోమశేఖరరావు, కె పాండురంగారావు, కె. విద్యాసాగరరావు, వి. జనార్దనరావు, జె. వీరయ్య, జె. రామారావు, వి. యుగంధరరావు, ఇ. లక్ష్మయ్య, టి. వెంకటేశం, సి. సత్యనారాయణ, జి. రమ, భూపతిరెడ్డి, మహమ్మద్ షౌకత్ అలీ, కె. మోహన్ రెడ్డిలు సంతకాలు చేశారు.

ప్రతాపరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 5

"భారతమాత పుత్రులుగా తోటివారిపట్ల మనం చూపవలసిన ప్రేమాదరణల దృష్ట్యా ఆంధ్రప్రాంతంనుండి వచ్చిన సోదరులకు రక్షణ కల్పించే విషయమై యోచించవలసిందిగా తెలంగాణా సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను" అని నీవుల్ ఇంటిగేషన్ ప్రాంత అధ్యక్షుడు శ్రీ డి. ప్రతాపరెడ్డి పత్రికలకు విడుదలచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

త్వరలో ప్రత్యేక తెలంగాణా ఏర్పడుతే పక్షంలో రక్తపాతంతో మారిన ప్రత్యక్షదర్శగై కొనగలమని కొందరు నాయకులు చేసిన బెదిరింపులను ఉదహరిస్తూ, దౌర్జన్యంతోను రక్తపాతంతోను ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునేటట్లు చేయడం ఏ ప్రజాస్వామ్యవాదికి న్యాయంకాదని శ్రీ ప్రతాపరెడ్డి అన్నారు. షంషాబాద్‌వద్ద నిన్న జరిగిన సంఘటనలో ఆంధ్రప్రదేశ్ సమైక్యతలో విశ్వాసంగల వారిపై రాళ్ళు దువ్వడం, బ్యానర్లను చింపివేయడం మొదలగు విషయాలపట్ల ఆయన విచారం ప్రకటించాడు ఈ అల్లర్లను ఆణచివేసినందుకు హర్షం ప్రకటిస్తూ, దౌర్జన్య సంఘటనలను ఎదుర్కొనడానికి సమైక్యతా సంఘాలు ఏర్పడాలని శ్రీప్రతాపరెడ్డి కోరారు.

పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతలు

చుందర్ ప్రకటనకు ముఖ్యమంత్రి ఖండన

కలకత్తా, ఏప్రిల్ 5

నిన్న ఢిల్లీలో పశ్చిమబెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ పి సి. చుందర్ ప్రకటించినట్లు బెంగాల్‌లో శాంతి భద్రతలు క్షీణించలేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నేడిక్కడ ప్రకటించాడు.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశం యెదుట చుందర్ చేసిన ప్రకటనను, అజయ్‌ముఖర్జీ దృష్టికి తీసుకురాగా "పశ్చిమ బెంగాల్‌ని రక్షించడానికి వారిని ప్రయత్నించనివ్వండి" అని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌ను రక్షించాలని వారు ప్రయత్నించి సోదిలోకి కూడా లేకుండాపోయారని అన్నారు. గతగురువారం కాంగ్రెసు భవనం ఎదుట ఏమి జరిగింది? అని ఆయన అడిగాడు. ఆరోజున కాంగ్రెసు ముఠాలు కొట్టుకున్న పటనను ఆయన గుర్తు చేశాడు.

ఐక్యసంఘటన ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడేందుకు కాంగ్రెసు తమకు సహాయపడాలని. కొట్లాటలు జరగకుండా చూడాలని ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు చెప్పారు.

దుర్గాపూర్‌లో యిటీవల జరిగిన ఘటనలపై విచారణ జరిపే సమయ్యలేదనీ కొట్లాటలను, పిచ్చిన దర్యలను శాంతం చెయ్యాలనీ, ఇలాంటివి ఇకముందు జరగకుండా జాగ్రత్తపడ్డ పర్యాలు తీసుకోవాలనీ, తాము ఆ విధంగా చేస్తున్నామనీ ఆయన చెప్పారు.

అయూబ్ అధ్యక్ష భవనంలోకి యాహ్యాఖాన్‌మార్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

పాకిస్తాన్ మార్షల్‌లా నిర్వహణాధికారి జనరల్ యాహ్యాఖాన్ కొద్ది రోజుల క్రితం అయూబ్‌ఖాన్ రాజీనామా చేసిన అధ్యక్ష భవనంలోకిమారాడని పాక్ రేడియో నిన్న ప్రకటించింది.

తన అధ్యక్ష పదవి స్వీకారం పాక్ అంతరంగిక విషయమనీ, విదేశ ప్రభుత్వాలు దాన్ని గుర్తించే ప్రసక్తి తలయెత్తదనీ యాహ్యాఖాన్ అన్నట్లు వాయిస్ ఆఫ్ అమెరికా ప్రకటించింది.

పాక్ విదేశాంగ విధానంలో ఎట్టి మార్పూ ఉండబోదనీ, సెంటో, తదితర అంతర్జాతీయ సైనిక సంస్థలో సభ్యురాలుగానే ఉంటుందని పాక్ అధ్యక్షుడు పునరుద్ఘాటించాడని కూడా అమెరికన్ రేడియో పేర్కొంటోంది

రయోడిజనీరోలో ఎలుకల బెడద

రయోడిజనీరో, ఏప్రిల్ 6

రయోడిజనీరోలో ఇప్పటికే ఒక్కొక్క మనిషికి రెండేసి ఎలుకలు లెక్కన ఉన్నాయనీ, పిట్టమైన మూషిక నిర్మూలన కార్యక్రమం చేపట్టకపోతే వచ్చే రెండేళ్ళలోనే ఎలుకలసంఖ్య 170 లక్షలకు జేరుకొంటుందనీ జర్నల్ దొబ్రానిల్ అనే పత్రిక పేర్కొంది.

ఇంతవరకే రయోడిజనీరో జనాభా 40 లక్షలు.

ఇంతటి విషమ సమస్యను గుర్తించనాలా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనికూడా ఆ పత్రిక విమర్శించింది.

ప. పాకిస్తాన్‌లో కోర్టులపై పరిశీలక బృందాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

పశ్చిమ పాకిస్తాన్‌లో సివిల్, క్రిమినల్ కోర్టులలో పరిస్థితి గతులను మెరుగుచేయడానికి, కోర్టులపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించడానికి ప. పాకిస్తాన్ హైకోర్టు ప్రధాని న్యాయమూర్తి మూడు పరిశీలక బృందాలను నియమించారని పాకిస్తాన్ రేడియో నేడు ప్రసారం చేసింది.

హైకోర్టు సీనియర్ న్యాయమూర్తుల నిపారసుల దృష్ట్యా ఈ నిర్ణయం చేయడం జరిగింది.

ఈ బృందాలు ఆకస్మికంగా సందర్శన చేస్తాయి. పౌర ఫిర్యాదులను పరిశీలిస్తాయి.

అగ్నిప్రమాదంలో ముగ్గురు మహిళల బలి

మధురై, ఏప్రిల్ 5

మధురైజిల్లాలోని పిరోడ్‌పూర్‌లో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో ముగ్గురు మహిళలు మరణించారు. మంటలను ఆర్పడానికి అగ్నిమాపక దళానికి ఆరు గంటలు పట్టింది. ప్రమాదంలో 12 ఇండ్లు నాశనమైపోయాయి.

నేపాల్‌లో అగ్నిప్రమాదం

రు. 1 లక్ష ఆస్తినష్టం

కాఠ్మండు, ఏప్రిల్ 6

తూర్పు నేపాల్‌లోని ధానాల్‌లో గత సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 40 ఇండ్లు దగ్ధమైనాయి.

దాదాపు ఒక లక్ష రూపాయల ఆస్తి నష్టమైంది

3273 వ అమెరికన్ విమానం కూల్చివేత

ఉత్తర వియత్నాంచే

టోక్యో, ఏప్రిల్ 6

హనోయికి పశ్చిమ నగరం హాతాయ్ రాష్ట్రంలో పోవకుండులేని అమెరికా గస్తీ విమానాన్ని కూల్చివేసినట్లు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ నిన్న ప్రకటించింది

దీనితో ఉత్తర వియత్నాంలో కూల్చబడిన అమెరికన్ విమానాల సంఖ్య 3273 కు చేరినట్లు ఉత్తర వియత్నాం రేడియో చెప్పింది.

తమిళనాడ్‌లో త్రాగే నీటి కొరత

పట్టణాలనుండి వలసలు తప్పనిస్థితి: అంటువ్యాధుల ఉధృతి

మద్రాసు, ఏప్రిల్ 6

వర్షాలు యింకా కురియ నందువల్ల తమిళనాడ్‌లో నీటిపై రేషనింగ్ విధింపు తప్పనిసరి అవటమే గాకుండా పట్టణ ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున వలసవెళ్ళే దుస్థితి తప్పని సూచనలు కానవస్తున్నాయి.

వర్షాలు యిప్పటికైనా కురియనిపక్షంలో విద్యాసంస్థలకు కూడా త్వరలోనే సెలవులు యివ్వవలసి వస్తుందని విద్యాలయాల అధికారులు అభిప్రాయ పడుతున్నారు.

310,000 లక్షల జనాభాగల కోయంబత్తూరు పట్టణానికి ఇదివరకే రోజు విడిచి రోజు నీరు సరఫరా జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే.

గతసంవత్సరం నైరుతి ఋతుపవనాలు, వీచకపోవడంవల్ల ఈ నీటికొరత ఏర్పడింది

పట్టణాల్లోనూ, పల్లెలలోను ఎన్నడూలేని నీటికొరత తలెత్తడానికి ఆశ్చర్యం కలిగించింది

ఉత్తర అర్కాట్‌లోని కడమనీగడిలో గ్రామస్థులకు నీరు ఎంపకం నిమిత్తం గుర్తింపు కార్డులు పంపిణీ అవుతాయి

మద్రాసు దుస్థితి

20 లక్షల జనాభాగల మద్రాసు పట్టణానికి నీటి సరఫరా సమస్య గత మార్చి నెల ఉత్తరార్థం నుండే కీడ్చదశకు చేరుకున్నది రోజువారీ నీటి సరఫరాలో మొత్తం 700 లక్షల గ్యాలన్ల కోత విధించబడింది.

నీటి సరఫరా వ్యవస్థ పథకం అంతా భిన్నాభిన్నమైంది ఉపరితం సాయంత్రం బావులు, ఎడ్లబండ్లు, తదితర సాధనాల ద్వారా నీటి సరఫరా జరుగు తున్నది.

నీటి రేట్లు పెరుగుదల

నీరు తెచ్చి పోసేవారు నీటి ధరను పెంచారు. 'లస్' ఉత్పత్తివారలు ఉత్పత్తిని తగ్గించేశారు. రిజర్వుల రేట్లు పెంచారు.

వ్యాధుల ఉధృతి

దొరికిన నీళ్ళతో త్రాగటంవల్ల ఇదివరకే పీడిస్తున్న కాలేయ సంబంధమైన వ్యాధులు, ప్లేగ్ జ్వరాలు ఇంకా అధికమౌతున్న సూచనలు కానవస్తున్నాయి.

గొట్టపుబావుల త్రవ్వకంపని గత సంవత్సరమే ప్రారంభించారు. అయితే అవి పూర్తి కాకముందే నీటి కొరత వచ్చింది.

100 లోతైన గొట్టపుబావుల త్రవ్వడానికి చేసిన కంట్రాక్టు ప్రకటన ఆకర్షణవంతంగా లేనందువల్ల ఎవరూ ముందుకు రాలేదు

గవర్నర్ పర్యటన

తీవ్ర వర్షాభావానికి గురియైన ఉత్తర అర్కాట్ జిల్లాలో గవర్నర్ సర్దార్ ఉజ్జల్ సింగ్ నేడు రెండురోజుల పర్యటన ప్రారంభించారు

ఈ జిల్లా తీవ్ర వర్షాభావానికి గురి అయిందనీ ఈ జిల్లాలోని దాదాపు 85 శాతం అనగా 11000 బావులు 2467 చెరువులు ఎండిపోయాయని జిల్లా కలెక్టర్ పత్రికలవారికి చెప్పాడు.

5 లక్షల వాచీల ఉత్పత్తి: హెచ్.ఎం.టి. ఫ్యాక్టరీచే రికార్డు స్థాపన

బెంగుళూరు, ఏప్రిల్ 6

1968-69 ఆర్థిక సంవత్సరంలో హిందుస్తాన్ మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీ సుమారు 3 లక్షల వాచీలను ఉత్పత్తిచేసి రికార్డు నెలకొల్పింది.

గత సంవత్సరంలో 2,60 వేల వాచీలను ఉత్పత్తి చేసింది. గత పూర్వసంవత్సరం 3,45,817 వాచీలు అమ్ముడు పోగా, యీ సంవత్సరం 3,01,748 వాచీలు అమ్ముడయాయి.

హిందుస్తాన్ వాచ్ ఫ్యాక్టరీ విస్తరణ కార్యక్రమం క్రింద త్వరలోనే ఆటోమాటిక్ వాచీలను ఉత్పత్తి చెయ్యాలనిపథకంచేసింది. కాశ్మీరులో రెండవ వాచ్ ఫ్యాక్టరీని నెలకొల్పాలని ప్రభుత్వం అలోచిస్తోంది.

సంప్రదాయకంగా ఉత్పత్తిచేసే జనతా అల్యూమినస్ గుటిజన్ పిటిజన్‌లనూ.

పైలెట్ వగైరా రకాలేకాకుండా విద్యార్థులకు తయిచ్ మహిళలకు నూతన్ అనేవాచీలను ప్రవేశపెట్టింది

మంచు దొరలి 15 మంది మృతి

రిక్స్‌గ్రెస్ సెన్, ఏప్రిల్ 5

ఉత్తర సిస్కోలోని కొండ ప్రాంతాలలోని రిక్స్‌గ్రెస్‌సెన్‌లో గత రాత్రి మంచులో 15 మంది యాత్రికులు కూరుకుపోయారు.

పలు దేశాలతో ఐక్య రిపబ్లిక్ దౌత్య సంబంధాలు

కైరో, ఏప్రిల్ 5

నేపాల్‌తో ఐక్య అరబ్ రిపబ్లిక్ దౌత్య సంబంధాలు పెట్టుకోవాలని తొలిసారిగా నిర్ణయించింది.

ఈ విషయాన్ని నేడు ఇక్కడ విదేశాంగ శాఖ ప్రకటించింది.

ఇంకా, మడాస్కర్, చాడ్; మధ్య ఆఫ్రికా రిపబ్లిక్, గాబన్‌లలో కూడా కొత్తగా దౌత్య కార్యాలయాలు తెరవాలని నిర్ణయించింది.

ఆర్థిక కారణాలవల్ల కొత్తస్థితిని నియమించలేకపోయినా ఇతర దేశాలలోని దౌత్యసిబ్బందిలో కొందరిని కొత్త కార్యాలయాలకు బదిలీ చేస్తారని ఆ ప్రకటనలో పేర్కొనబడింది

సిరియాలో త్వరలో సార్వత్రిక ఎన్నికలు

బాత్‌పార్టీ నిర్ణయం

దమాస్కస్, ఏప్రిల్ 6

సిరియాలో సార్వత్రిక ఎన్నికలు జరపడానికి బాత్ పార్టీ నిర్ణయించింది. ఈ పార్టీకి 16 మంది సభ్యులు నూతనంగా ఎన్నికైనారు. పౌర స్వేచ్ఛను పరిరక్షించేందుకు సోవియట్ యూనియన్, ఫ్రాన్స్ దేశాలతో రాజకీయ, ఆర్థిక సంబంధాలను ఎటువంటి చేసేందుకు నీతిగా చర్యలు తీసుకోవాలని ఈ సభ్యులు నిర్ణయించారు.

అమెరికా బ్రిటన్, పశ్చిమజర్మనీలతో దౌత్య సంబంధాలు పునరుద్ధరించ కూడదని నిర్ణయించారు వీరంతా అరబ్ ప్రజలకు శత్రువులని సభ్యులు పేర్కొన్నారు

బాత్‌పార్టీ 16 అంశాలుగలకార్యక్రమాన్ని రూపొందించింది

పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతలు

చుందర్ ప్రకటనకు ముఖ్యమంత్రి ఖండన

కలకత్తా, ఏప్రిల్ 5

నిన్న ఢిల్లీలో పశ్చిమబెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ పి సి. చుందర్ ప్రకటించినట్లు బెంగాల్‌లో శాంతి

తెలంగాణా ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కృషి

అవసరమని కేంద్ర బృందం నిర్ధారణ

హైదరాబాద్, ఏప్రిల్ 5

తెలంగాణా ప్రాంత సత్వరఆర్థికాభివృద్ధిసాధనకుప్రత్యేక ప్రయత్నాలు అవసరమని కేంద్ర హోం శాఖ కార్యదర్శి శ్రీ యల్. పి. సింగ్ నాయకత్వాన ఆంధ్ర రాష్ట్రం వచ్చిన కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం నిర్ధారణ చేసింది.

ఈబృందం హైదరాబాద్‌లో రెండురోజులుండి, రాష్ట్ర ప్రభుత్వఅధికారులతో చర్చలు జరిపి యీ రోజు సాయంత్రం ఢిల్లీ వెళ్ళింది. శ్రీ సింగ్ యీరోజే తెలంగాణా పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి శ్రీ నందన్‌కు నివేదిక యివ్వవచ్చునని తెలుస్తున్నది.

ఢిల్లీ వెళ్ళేముందు ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, చేయవలసిన పనులు అనేకం వున్నాయని. యీ విషయమై కేంద్ర హోం మంత్రికి నివేదిక యిచ్చి, సలహా యివ్వడం తన బాధ్యత అని అన్నారు

రాజకీయ సమస్యలు వివాదాలు కొనసాగినా హింసాయుత చర్యలకు పాల్పడకుండా, ప్రజా ఆస్తి ధ్వంసం చేయకుండా వ్యక్తులమీద దాడి చేయకుండా వుండాలని అందరికీ విజ్ఞప్తి చేశారు.

హింసాయుత చర్యలకు పాల్పడితే సమస్యలకు పరిష్కారమార్గం త్వరగా కలుగుతుందని అనుకోవడం పొరపాటు అని ఆయన అన్నారు.

పత్రికా విలేకరుల ప్రశ్నలకు జవాబు చెబుతూ, ఆయన సుప్రీంకోర్టు ఇటీవలయిచ్చిన తీర్పు దృష్ట్యా భారత రాజ్యాంగ పరిధిలోనే తెలంగాణా రక్షణకు కలిగించడానికి తీసుకోవలసిన చర్యలపై భారత ప్రభుత్వం పరిశీలన చేస్తున్నదని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తెలంగాణాలోవున్న పరిస్థితి సంతోషకరంగా వున్నదని తెలియచేయలేదనీ. తాను కలుసుకొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పరిస్థితి అంత తేలికగా కొట్టివేయు తగినట్లుగా లేదనీ, క్లిష్ట పరిస్థితి ఎప్పుడే అవకాశం లేదని చెప్పలేమని తెలిపారని అన్నారు.

ఆర్థికశాఖ సీనియర్ అధికారి, ప్రణాళికా సంఘ కార్యక్రమ సలహాదారు వున్న తన బృందం నిజానిజాలు తెలుకోవటానికి వచ్చిన బృందమేనని అన్నారు.

ఉద్యోగాల సమస్యపై కొన్ని కేంద్ర ఆదేశాలను రాష్ట్రప్రభుత్వం అమలుపరచలేదనీ, యీ సమస్య తెలంగాణా ప్రజలకు అన్యాయం చేసిందని ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. నిబంధనల ప్రకారం సీనియారిటీ లిస్టులు తయారు చేయబడలేదని ఫిర్యాదులు వచ్చినవని అన్నారు.

తెలంగాణా ప్రజల వెనుకబాటు తనం, తెలంగాణాప్రజల్ని వేధిస్తానికి సంబంధించిన ప్రాతిపదిక చర్యకు వచ్చాయని అన్నారు.

ఇప్పుడున్న నిజానిజాలను, పరిశీలించడం, వాటిని పరిష్కరించడానికి ప్రయత్నించడం తమ పని అన్నారు రాజకీయ పరిస్థితిపై అంతనాలు చెయ్యడం తమ పని కాదని అన్నారు.

కృష్ణానది జలాల వివాదం

మైసూరు ముఖ్యమంత్రి వివరణ

బెంగుళూరు, ఏప్రిల్ 5

పూనా పరిశోధన కేంద్రం నిర్ణయించిన కృష్ణా బేసిన్‌లో నీటిమొత్తం ఆధారపడదగిన పరిమాణంపై ఆంధ్ర ప్రభుత్వం వివాదం తెచ్చిన మూలంగా ఆంధ్ర - మహారాష్ట్ర మైసూరు ప్రభుత్వాలు కృష్ణానది జలాల వివాదాన్ని ట్రిబ్యునల్‌కు వప్పాయని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడిక్కడ చెప్పారు.

న్యూఢిల్లీనుండి తిరిగి వచ్చిన అనంతరం పత్రికావారితో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

కృష్ణాబేసిన్‌లో 1176 టి. యం. సి. నీరు లభించగలదనీ యిందులో 75 శాతం ఆధారపడదగినా నీరని పూనా పరిశోధన కేంద్రం తేల్చిందని అన్నారు.

విజయవాడ వద్ద మొత్తం ఎంత నీరు విడుదల చేస్తున్నారో ప్రత్యేకంగా గమనించి ఈ ప్రాతిపదికపై ముందుకు పోవాలని మైసూర్-మహారాష్ట్రలు అభిప్రాయపడుతున్నాయనీ అయితే యిందుకు ఆంధ్ర ప్రభుత్వం అంగీకరించడం లేదని అన్నారు.

కాబట్టి అభిప్రాయాలు వేరుగా వున్నాయని అన్నారు.

కృష్ణా - గోదావరి నదీజలాలపై ఒకటి లేక రెండు ట్రిబ్యునళ్ళు వేస్తారా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ ఇలా అన్నారు.

"కృష్ణా వివాదాన్నే మేము తర్చించాము. ఎందు చేతనంటే ముగ్గురు ముఖ్య మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఉపసంఘాని గోదావరి నదీ జలాల వివాదంలోని భాగస్వాములు యింకా వున్నారు, వారిలో ఒరిస్సా మధ్యప్రదేశ్ ఉన్నాయి. కాబట్టి ఆ విషయాన్ని తర్చించలేదు.

కృష్ణా వివాదం మొత్తం ట్రిబ్యునల్‌కు నివేదిస్తారో చెప్పడం కష్టమని అన్నారు.

మంత్రివర్గ మార్పు

మైసూరు మంత్రివర్గాన్ని మార్చుచేస్తున్న రన్న వార్త నిజంకాదని అన్నారు.

ఎద్దుల బండితో ట్రక్కు 'ఢీ'

12 మంది మృతి

లక్నో, ఏప్రిల్ 5

ఇక్కడకు 14 మైళ్ళ దూరంలోవున్న బంతర గ్రామంవద్ద ఒక ఎద్దులబండితో వేగంగా వస్తున్న ట్రక్కు ఢీకొన్నందువలన 12 మంది తనిపోయారు. తనిపోయినవారిలో 9 మంది పిల్లలు వున్నారు.

ఈ సంఘటన యీ రోజు ఉదయం జరిగింది ప్రమాద స్థలంలోనే 10 మంది తనిపోయారు. మరో యిద్దరు ఆస్పత్రిలో తనిపోయారు. ప్రమాదంలో మరో పదిమంది తీవ్రంగా గాయపడ్డారు. ఎద్దులబండి తునాతునకలయి పోయింది. గాయపడిన వారినందరినీ ఆస్పత్రిలో చేర్చినారు

ట్రక్కు డ్రైవర్, ట్రక్కులో వున్న యితరులు ప్రమాదం జరిగిన వెంటనే ట్రక్కును వదలి పారిపోయారు.

17 నామినేషన్ల తిరస్కరణ

(విశాలాంధ్ర విలేఖరి)

విజయవాడ, ఏప్రిల్ 5

ఏప్రిల్ 28 వ తేదీన జరుగనున్న విజయవాడ మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే నిమిత్తం వేయబడిన 360 నామినేషన్లలో నేటి స్క్రూటినీలో, 14 మంది అభ్యర్థులకు చెందిన 17 నామినేషన్లను వివిధ కారణాలచే ఎన్నికలనిర్వహణాధికారి శ్రీ ప్రేమచంద్ తిరస్కరించారు.

అలా తిరస్కరించబడిన నామినేషన్లలో శ్రీ పి. వి. రాఘవయ్య (33వ వార్డు), గుడివాడ వీరరాజు (13వ వార్డు) అసిఫ్ పాషా (14వ వార్డు)ల నామినేషన్లుకూడా ఉన్నాయి

ఈ 17నామినేషన్లలో కొందరు అభ్యర్థులు ఒకటికన్నా ఎక్కువ నామినేషన్లు వేసినవారు కూడా ఉన్నారు.

ఈ క్రింది నామినేషన్లు తిరస్కరింపబడినాయి.

2 వ వార్డు - నంబర లాలబ్బాయి.

3 వ వార్డు: జి కె. సింహాచలం.

12 వ వార్డు: వి వెంకటేశ్వర్లు, రాజా ఆంజనేయ, బోయిని వెంకటేశ్వర్లు.

13 వ వార్డు - జి వీరరాజు (కాంగ్రెస్)

14 వ వార్డు - అసిఫ్‌పాషా (కాంగ్రెస్)

18 వ వార్డు - బాబు నాయ్యు తియ నాని నాంచారయ్య.

25 వ వార్డు - సి హెచ్ చిదంబరం

30 వ వార్డు - గద్దే పూర్ణచంద్రరావు వెల్లంకి మధుసూదనరావు

31 వ వార్డు - దావిపెట్టి అప్పారావు

33 వ వార్డు. పి. వీరరాఘవయ్య (పట్టణ అభివృద్ధి సమితి)

హైదరాబాద్ ఆలిండియా రేడియో స్టేషన్ నేడు, ఇవాళ పాశ్చాత్య సంగీతాన్ని ప్రసారం చేసింది.

రిపబ్లికన్ పార్టీ సత్యాగ్రహంవాయిదా?

బొంబాయి, ఏప్రిల్ 5

ఏప్రిల్ 14 వ తేదీనుండి దేశవ్యాపితంగా నిర్వహించ తలచిన ఆందోళనను నేడిక్కడ సమావేశమైన రిపబ్లికన్ పార్టీ జాతీయ కార్యవర్గం వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది

ప్రధాన మంత్రి విజ్ఞప్తి మేరకు ఆందోళనను విరమించే విషయమై కార్యవర్గం చర్చించింది వేదలకు బంజరు భూములు పంచాలని. షెడ్యూల్ కులాల షెడ్యూలు తెగలకు కేటాయించిన ఉద్యోగాల కోటాలను పూర్తిగా భర్తీ చేయాలని యింకాయితర కోర్కెలను నెరవేర్చాలని కోరుతూ రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి వర్గం ఏప్రిల్ 3 వ తేదీన ప్రధానిని కలుసుకొని కోర్కెల పత్రాన్ని సమర్పించింది.

కోర్కెలపట్ల ప్రధాని చాలా సానుభూతితో వున్నారని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి డి బోగలె తెలియచేశారు. ప్రభుత్వం కోర్కెల విషయమై పరిశీలించేందుకు గాను ఆందోళనను వాయిదా వేయవలసిందిగా ప్రధానమంత్రి కోరారనీ ఆయన చెప్పారు.

సత్యాగ్రహ ఆందోళనను వాయిదా వేసే విషయమై కార్యవర్గ సమావేశంలో విస్తృత ప్రాముఖ్యతను ప్రకటించినట్లు తెలుస్తోంది. ఆందోళనను వాయిదా వేయాలని మెజారిటీ సభ్యులు కోరినట్లుగా విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

భారత్-యుగోస్లావ్‌ల మధ్య అంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

వాణిజ్య, పారిశ్రామిక సహకారానికి సంబంధించిన కొన్ని రంగాలపై భారత - యుగోస్లావియాలు అంగీకరించాయి కొన్ని ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించినట్లయితే వాటి అభివృద్ధికి రెండు దేశాలు కృషి చేయవచ్చునని రెండు దేశాలు అభిప్రాయ పడ్డాయి

యుగోస్లోవియా ఫెడరల్ ప్లానింగ్ కమిషన్ అధ్యక్షులు డాక్టర్ రిక్కాడ్జ్ స్టాజ్నర్ నేడు తన ప్రతినిధివర్గంతో కలసి, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు డాక్టర్ గాడ్గిల్‌తో సంభాషణలు జరిపారు. భారతదేశ ప్రతినిధి వర్గంలో వాణిజ్య, పరిశ్రమల, విదేశాంగ శాఖ ప్రతినిధులు కూడ పాల్గొన్నారు.

పారిశ్రామిక, వాణిజ్య సహకారాన్ని అందించుకునేందుకు భారత - యుగోస్లావ్‌లు మొదట కొన్ని రంగాలను గుర్తించాలని డాక్టర్ గాడ్గిల్ పేర్కొన్నారు. ఈ విధమైన సహకారం కనుక వున్నట్లయితే పెద్దయెత్తున పారిశ్రామిక అభివృద్ధిని సాధించ వచ్చును.

ఢిల్లీ నర్సుల సమ్మె విరమణ

డాక్టర్ల సమ్మె కొనసాగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. కె. షా హామీ యిచ్చిన దృష్ట్యా ఢిల్లీ ఇర్విన్ ఆస్పత్రి నర్సులు ఈ రోజు సాయంత్రం నుండి సమ్మెను విరమించారు.

ప్రభుత్వం తగు రక్షణ కల్పిస్తుందని, నర్సుల కోర్కెలను పూర్తిగా పరిశీలించడం జరుగుతుందని మంత్రి హామీ నిచ్చారు.

అయితే, డాక్టర్లు మాత్రం తమ సమ్మెను కొనసాగిస్తున్నారు.తమ ఆరోపణలపై విస్తృతమైన దర్యాప్తు జరిపించగలమని హామీ యిచ్చినట్లయితే సమ్మెనువిరమించాలనిడాక్టర్లు నిర్ణయించారు.

వర్ధమాన దేశాల అభివృద్ధికి అనువైన సిఫార్సులు

పియర్‌సన్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

భారత దేశం లాంటి వర్ధమాన దేశాలు అంతర్జాతీయ సహాయాన్ని సక్రమంగా వినియోగించుకొనేందుకు తమ కమిషన్ కొన్ని సిఫార్సులను చేయగలదనే ఆశాభావాన్ని అంతర్జాతీయ అభివృద్ధి కమీషన్ అధ్యక్షులు లెస్టర్ పియర్‌సన్ వెలిబుచ్చారు.

నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్ని దేశాలు అభివృద్ధిని పెంచుకునేందుకు అంతర్జాతీయంగా ప్రయత్నం జరగాలని పియర్‌సన్ అన్నారు. అందువలన సంపన్న, బడుగుదేశాల మధ్య వ్యత్యాసం వచ్చే 15,25 సంవత్సరాలలో తొలగించవచ్చని ఆయన తెలియచేశారు

వర్ధమాన దేశాల అభివృద్ధికి దీర్ఘకాల తక్కువ వడ్డీ రుణ సహాయం అవసరమని పియర్‌సన్ పేర్కొన్నారు. కమిషన్ సక్రమమైన పద్ధతిలో సిఫార్సులు చేయగలదని ఆయన అన్నారు.

జూలై 21 నచంద్రునిపై కాలూనటం సాధ్యం

'వాసా' అధికారి ఆశాభావం

మద్రాసు, ఏప్రిల్ 6

ఈ సంవత్సరం జూలై 21 న చంద్రునిపై తొలిమానవుడు కాలూనటం సాధ్యం కావచ్చునని అమెరికా అంతరిక్ష కేంద్రం (నాసా) సీనియర్ అధికారి రాబర్ట్ ఆర్. పైల్హాంగ్ నేడు ఇక్కడ అన్నారు.

మే 18 న ప్రయోగించబడే అపోలో 10 విజయంపై ఇది ఆధారపడి వున్నదని ఆయన చెప్పారు.

అపోలో 10 తో చంద్రునికి అయిదు మైళ్ళ దూరం వరకు యాత్రికులు వెళ్ళగలరని ఆయన చెప్పారు.

భారతకు

250000 టన్నుల సోవియట్ ఎరువులు

వచ్చే సంవత్సరంలో: మాస్కోలో ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

వచ్చే సంవత్సరం సోవియట్ యూనియన్ భారత దేశానికి 10 కోట్ల రూపాయలు విలువచేసే 2,50,000 టన్నుల నత్రజని ఎరువుల [అమోనియా సల్ఫేట్, యూరియా] ను సరఫరా చేయనున్నది.

ఈ మేరకు మాస్కోలో భారత-సోవియట్ అధికారుల మధ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ఈ సందర్భంగా భారత ప్రభుత్వ వ్యాపార కార్పొరేషన్ లిమిటెడ్ మార్కెటింగ్ అధికారి యం. యం శక్లాపీ ప్రసంగిస్తూ పెరుగుతున్న భారత-సోవియట్ వ్యాపార వ్యవస్థలో ప్రత్యేకంగా ఎరువుల విషయంలో ఈ ఒప్పందం మరో మైలు రాయి అని అన్నారు.

సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు పెట్రోక్ప్ ప్రసంగిస్తూ భారతవ్యవసాయంలో ఎరువులు పెట్టుబడి పెంచడంలో ఇది మరొక అడుగని అన్నారు.

ఈ ఒప్పందం భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తిని అధికం చేయడానికి తోడ్పడి తద్వారా భారత ప్రజల నందరికీ మానవ దోహదం చేయగలదని అన్నారు.

బళ్ళారి వైద్య కళాశాల విద్యార్థి సమ్మె విరమణ

బళ్ళారి, ఏప్రిల్ 6

మైసూరు రాష్ట్రఆరోగ్య మంత్రి యిచ్చిన హామీల దృష్ట్యా బళ్ళారి వైద్య కళాశాల విద్యార్థులు నేడు సమ్మెను విరమించారు.

నిరవధిక నిరాహారదీక్షకు పూనుకున్న నలుగురు విద్యార్థులుకూడా తమ దీక్షకు విరమించారు.

మావేముర

(1వ పేజీ తరువాయి)

కార్యరర్గాన ఎన్నుకోబడ్డారు కాబట్టి, ప్రధాని బాధ్యతనుండి 20 పేళ్ళ తర్వాత లా-ఎన్-లై పైకొలగ వచ్చునని యిక్కడి వార్తాసంస్థలు తెలియుతున్నాయి.

పార్టీ మహాసభలో దేశాంగ, విదేశాంగ విధానాలను కూలంకషంగానూ, స్వేచ్ఛగానూ, నిర్మొహమాటంగానూ తర్చించేందుకు వీలుగానే విడిగా పార్టీల ప్రతినిధి వర్గాలను ఈమారు ఆహ్వానించలేదని స్థానిక నివాసులు వ్యాఖ్యానిస్తున్నారు.

అయితే పాశ్చాత్య నాగరికతవల్ల, అధునిక రివిజనిజంవల్ల చైనా కమ్యూనిస్టుపార్టీ వైఖరిలో గణనీయమైన మార్పు వస్తుందని ఆ నిపుణులు భావించడంలేదు.

మేధావుల ఉరితీత?

కొందరు మేధావులను కాంటన్ పరిసరాల్లో నిర్బంధంలోనికి తీసుకొని, ప్రశ్నలు వేసి, విప్లవద్రోహులుగా నిర్ణయించటం, సాయర తిరుగుబాటును రెచ్చగొట్టారన్న నేరంపై వారిలో 30 మందిని ఉరితీయటం జరిగిందని హాంగ్‌కాంగ్ పైమ్సు నిన్న యిక్కడ ప్రకటించింది.

సోవియట్ శాంతిదళంవిమర్శ

కాట్మండ్, ఏప్రిల్ 6

ఆసియాపైన, ప్రత్యేకించి ఆగ్నేయాసియాపైన ప్రస్తుత చైనా నాయకత్వం పెత్తనాన్ని తలాయించటానికి ప్రయత్నిస్తోందని దక్షిణ ఆసియాకు సరిహద్దు నేపాలలో పాల్గొనడానికి యిక్కడకు వచ్చిన శాంతిదళం సభ్యులు పేర్కొన్నారు.

చైనా అనుసరిస్తున్న కమ్యూనిస్టు వ్యతిరేక విధానాలను ఆదేశ ప్రజలు ఎంతో కాలం సహించలేరనికూడ వారు చెప్పారు.

వేసాల్, ఆసియా, ఆగ్నేయాసియాల విషయంలో చైనా అనుసరిస్తున్న విధానాలు అధికార దాహంతోను, యుద్ధ తత్వంతోను కూడి వున్నాయనీ, యుద్ధకాంక్ష ప్రబలిన చైనా ప్రస్తుత నాయకులు ఆధ్యాత్మికవాద వ్యామోహంలో కొట్టాడి తమ ప్రజలను కరువు పరిస్థితులల్లో ఉంచటానికి కూడ వెనుదియ్యటంలేదనీ, వచ్చి కమ్యూనిస్టు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారనికూడా ఆ బృంద సభ్యులు విమర్శించారు.

కేంద్ర రిజర్వు పోలీసులకు రాష్ట్రాల అనుమతి

అవసరమని శ్రీ జ్యోతిబాసు ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 6

రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో కేంద్ర రిజర్వు పోలీసులను రాష్ట్రాలలో వుంచవచ్చునని పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడిక్కడ పేర్కొన్నారు.

రాష్ట్రాలకు రిజర్వు పోలీసుల సహాయం అవసరం లేనప్పుడు కూడా కేంద్ర రిజర్వు పోలీసు దళాలు రాష్ట్రాలలో ఎందుకు వుంటున్నాయో తనకు బోధపడటంలేదని శ్రీ జ్యోతిబాసు ఒక ఎత్తిక విలేకర్ల సమావేశంలో పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో మెహనా ఒక పెద్ద సమస్యగా పరిణమించిందన్న విషయాన్ని ఆయన ఖండిస్తూ ఇది యదార్థంకాదన్నారు

రాజకీయ కారణాల మూలంగా ఉగ్రవాదులు ప్రజలనుంచి దూరమవుతారన్నారు.

గవర్నర్ల నియామకాన్ని శ్రీ జ్యోతిబాసు ఉదహరిస్తూ గవర్నర్ పదవికి ఎన్నికలు జరిపి వ్యక్తులను నియమించాలన్నారు. ఈ ఏర్పాటు జరిగేవరకూ రాష్ట్ర ప్రభుత్వాలలో సంప్రదించి గవర్నర్లను నియమించాలన్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు అంతకంతకూ దిగజారిపోతున్నాయని వ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ప్రతాప్‌చంద్ర చందూర్ చేసిన ఆరోపణను శ్రీ బాసు ఖండించారు

అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరిగినా వాటిని వెంటనే అదుపులో పెట్టడం జరిగిందన్నారు.

విజయవాడలో సిటీబస్ చిన్నకారు ఢీ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 6

విజయవాడలో వైఎండ్‌టాకీస్ వెంట్లో నేడు 4 వ నెంబరు సిటీబస్సు, ఒక చిన్న కారు ఢీకొన్నాయి. ఎవరూ పెద్దగా గాయపడలేదు.

సిటీబస్సు బ్రేకులు అక్కడివున్న ప్రధాన ఐలండ్‌మీదకు ఎక్కిపోయింది అక్కడి సిగ్నల్ పోలు ఒకప్పుడు ట్రాఫిక్ ప్రమాదాలకి గురై కూలిపోవడంవల్ల ఇప్పుడక్కడ ఏమీ లేదు ఉన్నట్లయితే అదికూడా కూలిపోయి ఉండేది విజయవాడలో ఈమధ్య వెనకొంజలకు పైగా ట్రాఫిక్ ప్రమాదాలేవీ లేవని ప్రజలు సంతోషిస్తుండగా ఇది జరిగింది

సిమెంటు ధర టన్ను ఒకటికి రు. 100

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

సిమెంటుధర టన్ను ఒకటికి 100 రూపాయలు ఉండాలని కేంద్ర మంత్రివర్గ ధరల, ఉత్పత్తి సమన్వయ సంఘం అంగీకరించినట్లు తెలుస్తున్నది.

దేశవ్యాపితంగా ఈ ధర ఒకే విధంగా వుంటుంది.

ప్రస్తుత ధర 90.50, 93.98 రూపాయలు వున్నది.

ప్రభుత్వప్రకటన అనంతరం ఈ నూతన ధర అమలులోనికి వస్తుంది.

1970 జనవరి నుండి సిమెంటు పై కంట్రోలు తొలగిస్తూ నేటి సమావేశంలో యీ ఉపసంఘం మరో నిర్ణయం చేసింది.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది

కీలకాంశాలపాటు ఈ సమావేశం జరుగుతుంది.

గత సమావేశంలో అసమగ్రంగా చర్చ జరిగిన చెకోస్లావేకియా సమస్యపై తిరిగి ఈరోజు చర్చ ప్రారంభించారు.

ఈ సమావేశంలో మధ్యంతర ఎన్నికల ఎదిరాలు, కేరళ పరిస్థితి, శిక్షణేన చర్యలు, తెలంగాణా సమస్య. ప్రధాన కమ్యూనిస్టు పార్టీల మహాసభలపై తర్చలు జరుపుతారు.

ఆంధ్రప్రదేశ్ ఐ.టి.ఐ.ల సదస్సు వాయిదా

విజయవాడ ఏప్రిల్ 6

తెలంగాణాలో నేడు జరుగుతున్న ఆందోళన దృష్ట్యా ఏప్రిల్ 13 వ తేదీన విజయవాడలో జరుపవలసిన ఆంధ్రప్రదేశ్ ఐ. టి. ఐ.ల సదస్సును కొంత కాలంపాటు వాయిదా వేస్తున్నట్లు విజయవాడ ఐ. టి. ఐ. స్టూడెంట్సు యూనియన్ అధ్యక్షుడు, కార్యదర్శులయిన శ్రీ వి ఎస్ ఆర్ మూర్తి శ్రీ కె. వి. రాములు తెలియచేస్తున్నారు.

సదస్సు ఎప్పుడు జరిగేదీ తరువాత తెలియచ్చుగలదు, విద్యార్థులను ప్రత్యక్షదాడులు పట్టించేందుకు ఇతరుల పేర్లతో వచ్చే ప్రకటనలను నమ్మవద్దని, ఐ. టి. ఐ. ల విద్యార్థులందరినీ కోరుతున్నాము.

హాజరయిన వారికన్నా ఎక్కువసంఖ్యపుస్న హాజరు పట్టీ

పెదన హరిజన హాస్టల్ తీరు

పెదన, ఏప్రిల్ 6

కృష్ణాజిల్లా, పెదనలో హరిజన హాస్టళ్లలో యిటీవల వెల్‌ఫేర్ శాఖవారు తనిఖీచేయగా హాజరయిన వారికంటే హాజరుపట్టీలో 15 మంది ఎక్కువ వున్నట్లు చూపబడింది.

ఈకేసు మాపుచేయాలని సిద్ధాన కొందరు ఆఫీసు చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తున్నది. (వి. వి.)

ఇజ్రాయిల్ - రుమేనియా కమ్యూనిస్టుపార్టీల ప్రకటన

పశ్చిమాసియాపై భద్రతాసంఘంసూచనలు బలపరుస్తూ

బుఖారెస్టు, ఏప్రిల్ 8

1967 జూన్ మాసంలో జరిగిన 6 రోజుల యుద్ధంలో ఇజ్రాయిల్ ఆక్రమించుకున్న అరబ్ భూభాగంనుండి ఇజ్రాయిల్ ఉపసంహరించుకోవాలన్న ఐ. రా. స భద్రతాసమితి సూచనను ఇజ్రాయిల్ కమ్యూనిస్టులు బలపరుస్తున్నారని నిన్న ఇక్కడ వెలువడిన రుమేనియా-ఇజ్రాయిల్ కమ్యూనిస్టు పార్టీల సంయుక్త ప్రకటన తెలియజేసింది.

రుమేనియా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి నికోలా సిసెస్కూ - ఇజ్రాయిల్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మీర్ విల్నర్‌ల మధ్య జరిగిన యిక్కడి జరిగిన చర్చల అనంతరం ఈ ప్రకటన వెలువడింది.

తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులుగా యస్. బి. గిరి

హైదరాబాదు, ఏప్రిల్ 6

రాష్ట్ర విభజనను కోరుతున్న తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు శ్రీ మదన్ మోహన్‌ను అరెస్టుచేయడంలో అనౌచిత్యతను హెచ్ మజ్లిస్ సభ నాయకులు శ్రీ యస్.బి. గిరి తీసుకున్నారు.

బాధ్యతను స్వీకరించిన వెంటనే ఒకప్రకటనచేస్తూ, అరెస్టులను ఖండించారు.

భవిష్యత్తు రాజ్యాంగరచనను రూపొందించడానికి తెలంగాణా ప్రజా సమితి సమావేశం కానున్నది ఏప్రిల్ 9 వ తేదీన జరిగే సదస్సులో పార్లమెంటు సభ్యులు శ్రీ నాథ్ పాయ్ ప్రసంగిస్తారు.

తెలంగాణా ప్రాంతంలోని ప్రజల అభిప్రాయ సేకరణ ప్రాతిపదికపై తెలంగాణా సమస్యను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణా ఎడుదెడ్ల స్కూలు పాతకాలపు ఉపాధ్యాయులగిల్లు నేడొక ప్రకటనలో కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

కేంద్రం జోక్యానికై 20 మంది కాంగ్రెసు శాసన సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 5

రాష్ట్ర పరిస్థితిపై కేంద్రం జోక్యం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెసు పార్టీకి చెందిన 20 మంది శాసనసభ్యులు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి టెలిగ్రామ్ పంపారు.

తెలంగాణా ప్రాంత మంతటా ఉద్రిక్త పరిస్థితి నెలకొనివున్నదని ఈ టెలిగ్రామ్‌లో తెలియ చేశారు. పోలీసులు పాతనిక వర్గాలను అనుసరిస్తున్నారని రాజధానిని పోలీసు క్యాంపుగా మార్చి చేశారని వారు పేర్కొన్నారు. టెలిగ్రామ్ పంపిన వారిలో తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీ చొక్కారావుగూడ వున్నారు.

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా చేయాలి

సైదారు ఫ్యాక్టరీ యూనియన్ డిమాండ్

నెల్లూరు, ఏప్రిల్ 8

ఆంధ్ర ప్రదేశ్ రైతులను అవమానించేవిధంగా బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం వెంటనే రాజీనామా చేయాలని నెల్లూరు డిస్టిలరీ ఫ్యాక్టరీ నిర్వాహకులు ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షులు శ్రీ యుతుల అర్. యం కల్లీవాల్ మోహన్ వారియా ఉన్నారు.

60 యేండ్ల వయస్సుదాటినవారు పదవులలో లేదా పార్టీ పదవులలో ఉన్నవారికి స్వస్తి చెప్పాలని ఏ. ఐ. సి. సి. ఆదేశం దానిని శ్రీ వారియారుకాకతీర్మానానికి నోటీసు యిచ్చారు.

పార్టీలో యువకులను ఉత్తేజపరచడానికి ఒక చర్య అవసరమని ఆ తీర్మానంలో తెలిపారు.

భారతీయ యువజన కాంగ్రెసును పునర్నిర్మించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ డా. కరణ్‌సింగ్ ఒక తీర్మానానికి నోటీసు యిచ్చారు.

తెలుగు తీర్మానాన్ని ప్రతిపాదించిన వారిలో శ్రీ యుతుల అర్. యం కల్లీవాల్ మోహన్ వారియా ఉన్నారు.

60 యేండ్ల వయస్సుదాటినవారు పదవులలో లేదా పార్టీ పదవులలో ఉన్నవారికి స్వస్తి చెప్పాలని ఏ. ఐ. సి. సి. ఆదేశం దానిని శ్రీ వారియారుకాకతీర్మానానికి నోటీసు యిచ్చారు.

పార్టీలో యువకులను ఉత్తేజపరచడానికి ఒక చర్య అవసరమని ఆ తీర్మానంలో తెలిపారు.

భారతీయ యువజన కాంగ్రెసును పునర్నిర్మించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ డా. కరణ్‌సింగ్ ఒక తీర్మానానికి నోటీసు యిచ్చారు.

తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులుగా యస్. బి. గిరి

హైదరాబాదు, ఏప్రిల్ 6

రాష్ట్ర విభజనను కోరుతున్న తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు శ్రీ మదన్ మోహన్‌ను అరెస్టుచేయడంలో అనౌచిత్యతను హెచ్ మజ్లిస్ సభ నాయకులు శ్రీ యస్.బి. గిరి తీసుకున్నారు.

బాధ్యతను స్వీకరించిన వెంటనే ఒకప్రకటనచేస్తూ, అరెస్టులను ఖండించారు.

భవిష్యత్తు రాజ్యాంగరచనను రూపొందించడానికి తెలంగాణా ప్రజా సమితి సమావేశం కానున్నది ఏప్రిల్ 9 వ తేదీన జరిగే సదస్సులో పార్లమెంటు సభ్యులు శ్రీ నాథ్ పాయ్ ప్రసంగిస్తారు.

తెలంగాణా ప్రాంతంలోని ప్రజల అభిప్రాయ సేకరణ ప్రాతిపదికపై తెలంగాణా సమస్యను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణా ఎడుదెడ్ల స్కూలు పాతకాలపు ఉపాధ్యాయులగిల్లు నేడొక ప్రకటనలో కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

పరీక్షలు జరుపుతే సహాయ నిరాకరణ

ప్రభుత్వానికి తెలంగాణా ఉపాధ్యాయసంస్థల హెచ్చరిక

హైదరాబాదు ఏప్రిల్ 5

మామూలు పరిస్థితులు పునరుద్ధరించబడే వరకు పరీక్షలను జరుపుతామని ప్రభుత్వం అంగీకరించకపోతే అన్ని పరీక్షలకు సంబంధించిన పనులలో తాము సహకరించబోమని తెలియచేయబడినట్లు రాష్ట్ర ఉపాధ్యాయ యూనియన్, తెలంగాణా ఎయిడెడ్, ప్రైవేటు ఉపాధ్యాయుల గిల్డు పేర్కొనగలదు.

తెలంగాణాలోని పరిస్థితి తీవ్

రేడియో

మంగళవారం ఏప్రిల్ 8
శక 1890 ★ చైత్ర 18

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం. 6.00 వందేమాతరం. ప్రసార విశేషాలు. 6.10 భక్తిరంజని: స్వాతి తిరునాళ్ కృతులు: 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 పొలం పనులకు 7.00 తె. వా: 7.15 టి దక్షిణామూర్తి: 7.45 సంగీత శిక్షణ (జూనియర్లకు): 8.00 హిం వా. 8.15 ఆం. వా: 8.30 మానికొండ కమలాదేవి: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 వనితావాణి: 1.30 ఆం. వా: 1.40 ఎనిడియంటలు. 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన. ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 టి దక్షిణామూర్తి. క్లారినెట్: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణ కాలక్షేపం(భాగవతంనుండి). 6.30కల్పలత: 7.00 తె. వా: 7.15 వంటసీసీపులు: 7.45 రేడియో వార్తావాహిని: 8.00 ఆంగ్లం: 8.15 ఢిల్లీ నుండి రిలే: 8.25 గానసుధ: 8.35 ఈరోజు పార్లమెంటులో: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 ఏలూరు తివాసీలు: డాక్యుమెంటరీ రూపకం: 9.30 ఎన్. వనజాగుప్త: 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం. 6.00 వందేమాతరం. 6.35 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 వి. వలే. 7.45 సంకీర్తనం: 7.55 సూక్తి ముక్తావళి. 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 వి. వలే 9.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 వనితావాణి. 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన. ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు: 6.00 ఆం.వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉర్దూలో కార్యక్రమం: (హైదరాబాద్ - కడపలు మాత్రమే). 6.25 వ్యవసాయదారులకు: 6.30 గ్రామస్తుల రేడియోగోష్ఠి: 7.00 తె. వా. 7.15 ఎద్యుదరనం - షేక్ మౌలా: 7.30 లలిత సంగీతం - ఇందిరా రంగారావు: 7.45 వార్తావాహిని. 8.00 మీరు కోరిన పాటలు 8.30 సంగీత భర్వ మందాకినీతనయతో పరిచయం: 8.40 గానసుధ: 8.45 హిం: వా: (కడప: విశాఖపట్టణాలు మాత్రము): 9.00 ఆ. వా: 9.15 ఏలూరు తివాసీలు 9.30 వి. వలే: 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన. ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం: 6.40 ఆం. వా. 6.45 సుగం సంగీత్: 7.00 జె ఎస్. దొమింగో - వయోలిన్: 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 శాస్త్రీయ సంగీత్: 2.10 ఉ. వా: 2.20 శాస్త్రీయ సంగీత్. 2.30 స్త్రీలకార్యక్రమం (హిందీ). 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 ప్రసంగం (హిందీ) 8.15 రేడియో న్యూస్‌రీల్ 8.25 జె యస్. దొమింగో - వయోలిన్. 8.35 ఈ రోజు పార్లమెంటులో, 8.45 హిం. వా. 9.00 చిత్రమండి నే. 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము. 10.00 టామ్‌రాన్. 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ (1420 కిలో సై.)

ఉదయం. 6.55 వందేమాతరం.మంగళ ధ్వని. 7.00 తె. వా. 7.15 సంగీతమంజరి. శ్యామా గోవిందరాజన్: 7.30 మాధవీ రాజగోపాలన్. వి. ఎల్. వేదగిరి - వయోలిన్. పాల్టాట్ కె. కుంజుమణి - మృదంగం: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 ప్రసార సమాప్తి

(211.3 మీ 1420 కి. సై)

మధ్యాహ్నం 1.00 పాశ్చాత్యసంగీతం: 1.30 ఆం వా. 1.40 వాద్యగోష్ఠి. 1.50 తె. వా. 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలో సై)

సాయంత్రం 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 ఆం వా 6.05 ప్రాంతీయ తెలుగిగళ్: 7.00 తె. వా: 7.15 ఎడ. ఎస్. సత్యనారాయణ. 7.45 చిత్రగానం. 8.15 రేడియో న్యూస్‌రీల్ రిలే. 8.25 ఇతర ప్రాంతీయ గీతం. 8.35 ఈరోజు పార్లమెంటులో, 8.45 హిం. వా. 9.00 ఆం వా. 9.15 ఢిల్లీ నుండి రిలే. 9.30 పాశ్చాత్య సంగీతం: 10.30 ఆం. వా. 10.35 వాతావరణ సూచన. జన గణ మన - ప్రసార సమాప్తి.

పెట్టుబడిదారులకు తోడ్పడ్డ ప్రభుత్వ పారిశ్రామిక విధానం

—ప్రముఖ గాంధేయవాది విమర్శ

కలకత్తా, ఏప్రిల్ 5

గత 20 సంవత్సరాల్లోను భారత్ రు. 5500 కోట్లు పారిశ్రామిక యంత్రాలపై పెట్టుబడి పెట్టిందని ఆ పెట్టుబడులవల్ల లభించేఫలితాలను కొద్దిమంది పెట్టుబడిదారులు మాత్రమే స్వాహాచేస్తున్నారనీ గాంధీవాది, సుప్రసిద్ధ పండితుడు శ్రీ ప్యారేలాల్ తెలియజేశారు.

అరడజనుమంది పెట్టుబడిదారులు తమ సంపదలను త్యాగం చెయ్యాలనీ సిద్ధులుకావేశంపైన దాని ప్రభావం వచ్చుతుందని ఆయన చెప్పారు. నేడిక్కడ జరిగిన గాంధీ శతజయంత్యుత్సవం సందర్భంగా ఇక్కడ జరిపిన గోష్ఠిలో గాంధీ మహాత్ముని ఆర్థిక, సామాజిక భావనలపై ఇక్కడ జరిగిన గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు

ఎంతవర్ష ప్రణాళికలను చేపట్టడంద్వారా పాశ్చాత్య పద్ధతులలో భౌతిక అభివృద్ధిని, భారత్ చేపట్టిందని ఆయన అన్నారు. ఆ ప్రణాళికలను అమలు జరిపేందుకు పనర్లు లేకపోవడం వల్ల, విదేశ సహాయం తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని కూడా అన్నారు.

పాటిల్‌కు మురార్జీ మురా మద్దతు

ఉప ఎన్నికలలో

హైదరాబాద్. ఏప్రిల్ 6

కేంద్రంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు శ్రీ మురార్జీదేశాయ్ శ్రీ ఎస్. కె. పాటిల్ ఉప ఎన్నికను బలపరుస్తున్నారని ఒక ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ శాహూర్ నిన్న పేర్కొన్నారు.

శ్రీ శాహూర్‌కూడా శ్రీ పాటిల్‌తోబాటు లోక్‌సభ ఉపఎన్నికలలో పోటీచేస్తున్నారు.

ప్రస్తుతం శ్రీ పాటిల్‌కు మురార్జీ సహాయం చేస్తే, 1972 ఎన్నికలలో మురార్జీ ప్రధాని కావడానికి శ్రీ పాటిల్ సహాయం చేస్తారని ఈయన పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లోని మితవాద శక్తుల సమ్మేళనానికి ఢిల్లీలో అప్పుడే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, దేశంలోని ప్రగతిశీల, వామపక్ష శక్తులని అణచివేయడానికి ఒక కుట్ర పన్నడం జరుగుతోందని శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ తెలియజేశారు.

శ్రీ పాటిల్ బనాస్కాంత పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి లోక్‌సభ ఉపఎన్నికలో పోటీ చేస్తున్న సంగతి పాఠకులకు విదితమే

బళ్ళారిలో వైద్య విద్యార్థుల సమ్మె

బళ్ళారి, ఏప్రిల్ 6

సమ్మె చేస్తున్నస్థానిక వైద్య కళాశాల విద్యార్థులు బళ్ళారి బిందెకు ఏలువు ఇవ్వడంతో విన్న పట్టణంలో అన్ని దుకాణాలు, సినిమా హాళ్లు, హోటళ్ళు మూతబడ్డాయి.

అనుమతి పడకలసంఖ్య 600కు పెంచాలని జిల్లాలో నిర్మించిన నియమించాలని. హాస్టళ్ళలో విద్యార్థులకు మంచి ఆహారం ఇవ్వాలని విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

అంచెలవారీగా నలుగురు వైద్య విద్యార్థులు చేస్తున్న నిరాహార దీక్ష నిన్న ఆరవ రోజుకు ప్రవేశించింది.

విద్యార్థుల న్యాయసమ్మతమైనకోర్కెలను అంగీకరించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ పట్టణ మున్సిపల్ కౌన్సిల్ ఒక సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించింది.

విద్యార్థులు నిన్న జరిపిన ప్రదర్శనలో మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్, కొంతమంది సభ్యులుకూడా పాల్గొన్నారు.

రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ వై. రామకృష్ణ సమ్మె చేస్తున్న విద్యార్థులను నిన్న కల్సుకొని సంభాషించారు. విద్యార్థులు ఈ రోజు సమ్మె విరమించవచ్చునని తెలుస్తోంది.

విద్యార్థులడిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందన్నారు.

కేరళ భూసంస్కరణల బిల్లు సమస్య

శ్రీమతి గౌరీ ధామస్ వివరణ

కాలికట్, ఏప్రిల్ 6

కేరళ భూసంస్కరణల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించకపోతే, రాష్ట్రప్రజలు కేంద్ర అనుకూల యత్నాలకు సవాలు చేయవలసి వుంటుందని, అవసరమైతే సుప్రీంకోర్టులో పిర్యాదు చేయవలసి వుంటుందని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీమతి గౌరీ ధామస్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

నాలుగవ వందవస్తు ప్రణాళికలో భూసంస్కరణల విషయంలో ప్రణాళిక సంఘం సూచనలకు అనుగుణంగానే ఈ బిల్లును తయారు చేయడం జరిగిందని ఆమె పత్రికా విలేకర్లకు తెలియజేశారు

ప్రజలు ఆందోళన చేయడమే ఈ సమస్యను రిక్కాంచి వార్తమన్నారు.

మత సంస్థల ధర్మకు సంబంధించి కొన్ని సవరణలు చేయడాన్ని మినహాయించవలసిందిగా ప్రభుత్వం సూచించింది కాని ఇది ఆమోదంలో లేకపోతే శ్రీమతి గౌరీ సమాధాన మివ్వాలు.

స్పందించిన ప్లాస్టిక్ గుండె

హౌస్టన్, (టెక్సాస్.) ఏప్రిల్ 5

కార్స్ అనే 47 ఏళ్ళ అమెరికన్ వ్యక్తికి నిన్న నొక వైద్య బృందం ప్లాస్టిక్ గుండెను అమర్చింది. ఈ వైద్య బృందానికి డాక్టర్ డెంటన్ కూలీ నేతృత్వం వహించారు.

మానవ హృదయం లభించేటంత వరకు. ఈ ప్లాస్టిక్ ఎక్కిరం కార్స్ శరీరంలో ఉంటుందని సెయింట్ టాన్ అన్నుత్రి ప్రతి విధి తెలిపారు.

ఈ ప్లాస్టిక్ గుండెకాయను తయారుచేసిన అర్జెంటినాకు చెందిన డాక్టర్ డామింగో లియోటాకూడా మూడు గంటలపాటు జరిగిన ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఈ ప్లాస్టిక్ పరికరంలో రెండు విభాగాలున్నాయి.

ఇంతకుముందు 19 గుండె ఆపరేషన్లు చేసిన 48 సంవత్సరాల డాక్టర్ కూలీడజ్. కుడి విభాగాన్నిముందూ, ఎడమ విభాగాన్ని తర్వాతా అమర్చి, ఆ రెండింటినీ కలిపికుట్టారనీ అందులో అమర్చబడిన 'కంపోర్' అనే యంత్ర సహాయంతో వెంటనే ప్లాస్టిక్ గుండె కొట్టుకో నారంభించిందనీ ఆ ప్రతినిధిలు తెలిపారు.

రోగి కార్స్ తీవ్రమైన గుండె జబ్బుతో బాధ పడుతున్నారని తెలుస్తోంది.

అభినందన ఖాతరు చేయనని చంద్రశేఖర్ ప్రకటన

అహ్మదాబాద్, ఏప్రిల్ 5

తనను అభినందించే విషయంలో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం తన పరిమితులను దాటిపోయిందనీ. ప్రతి రోజూ తనను అభినందించినా తాను ఆ అభినందనలను ఖాతరు చేయనని కాంగ్రెసులోని యంగ్‌బర్క్స్ నాయకులు శ్రీ చంద్రశేఖర్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో తెలిపారు.

బిర్లాలాంటి గుర్తు పెట్టుబడిదారుల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులను తొలగించడానికి సరైన కాలంలో ప్రచారం చేయడం తన ఉద్దేశమని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్ మంత్రివర్గం

శుక్లా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

ప్రోగసివ్ గ్రూప్‌తో సంప్రతించి తన మంత్రివర్గంలో చేర్చవలసే గ్రూప్ ప్రతినిధులను ఎన్నుకుంటానని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్ చరణ్ శుక్లా నేడిక్కడ తెలియజేశారు.

ప్రగతిశీల విద్యార్థి సంఘాలకు చెందిన వారు తన మంత్రివర్గంలోకి వస్తారుగాని, వ్యక్తులుగా కాదని శ్రీ శుక్లా అన్నారు.

పార్టీలనుండి బయటకు వచ్చినవారిని మంత్రులుగా ఎన్నుకొనారాదనే ఆంక్షను మాత్రమే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ పెట్టిందని శ్రీ శుక్లా అన్నారు.

ప్రగతిశీల విద్యార్థి సంఘాలకు చెందిన ఇండిపెండెంట్ సభ్యులను ఎన్నుకునేందుకు తనకు అధికార మిచ్చిందని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీ జెండాపై కేసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

జాతీయ జెండా పోలికలుగల కాంగ్రెస్ జెండాను ఉపయోగించటాన్ని నిషేధిస్తూ ఎందుకు ఉత్తర్వులు జారీచేయరాదో తెలియచేయవలసిందిగా కోరుతూ ఢిల్లీ సబ్-జడ్జి నేడు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప, ప్రధానకార్యదర్శి శ్రీ నాథిక్ అలీ, కోశాధికారి శ్రీ యస్. కె పాటిల్‌లకు సంజాయిషీనోటీసును పంపారు.

భారతీయ స్వాతంత్ర్య సంగ్రామ సమితి కార్యదర్శి శ్రీ సత్యపాల్ మల్లిక్ పెట్టుకున్న పిటిషన్‌పై నేడిక్కడ శ్రీ ఎం. కె దేవర్ యీ సంజాయిషీ నోటీసును జారీచేశారు. కాంగ్రెస్ జెండాను పిక్టోరియా రాణి పేర్కొంటు ఎర్రబెండ్ ఇండికస్ యిన్నారని ప్రచారిస్తోంది.

పార్టీకు జెండాకు వాడుతున్న జెండాకు పటుదనిపించలేదని శ్రీమల్లిక్ పేర్కొన్నారు. తాత్కాలిక ఇంజంక్షన్ యివ్వవలసిందిగా కోర్టు ఎదుట విజ్ఞప్తి చేశారు. ఈ కేసును ఏప్రిల్ 11 వ తేదీన విచారణ జరుగుతుంది.

ఆర్థికాభివృద్ధిలో నౌకా వాణిజ్యపాత్ర

బొంబాయి, ఏప్రిల్ 6

జాతీయ ఆర్థిక స్థిరత్వానికి, అభివృద్ధికి ముఖ్యమైన భారతీయ ఎగుమతి ప్రణాళికను అమలుపరచటవల్ల దేశంలోని నౌకా వాణిజ్య వేత్తలకు ప్రత్యక్ష సన్నిహితం కలుగుతుందని నౌకా వాణిజ్యశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నిన్న అన్నారు.

ఎగుమతుల వాణిజ్యాన్ని అభివృద్ధి చేయటానికి వారంతాకృషి చేయాలన్నారు. జాతీయ నౌకా దినోత్సవ కమిటీవారి ఆధ్వర్యాన ఏర్పాటుచేయబడిన 6 వ జాతీయ నౌకా దినోత్సవ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రఘురామయ్య పైవిధంగా అన్నారు. గోవాలో వాణిజ్య నౌకాశ్రయ కేంద్రాన్ని స్థాపించటకు కేంద్రప్రభుత్వం నిశ్చయించిందన్నారు.

ఫ్రాన్సుమంత్రి హైద్రాబాద్ సందర్శన

బొంబాయి, ఏప్రిల్ 6

ఫ్రాన్స్ శాస్త్రీయ పరిశోధన మంత్రి రాబర్టుగాలీ హైద్రాబాద్‌లో రెండురోజులు పర్యటించే నిమిత్తం నిన్న బొంబాయినుంచి హైద్రాబాద్ వెళ్ళారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆహ్వానంపై రాబర్ట్‌గాలీ. ఇద్దరు సీనియర్ అధికారులతో భారతలో పరిశోధనలు పర్యటించే నిమిత్తం ఇక్కడకు చేరుకున్నారు.

రాబర్టు బొంబాయిలో పర్యటించినప్పుడు అణుశక్తి కేంద్రాన్ని సందర్శించారు.

మద్రాసులో కల్పకం (అణుశక్తి కేంద్రాన్ని కూడా సందర్శిస్తారు.

శాసన సభలో మంత్రులు నవ్వొచ్చా?

జమ్ము, ఏప్రిల్ 5

శాసన సభలో మంత్రులు నవ్వవచ్చునా? లేదా?

ఈ ప్రశ్నను కాశ్మీర్ శాసనసభ పరిశీలించింది. ప్రశ్నలకు సమాధానం యిచ్చేటప్పుడు నవ్వటం మంత్రులకు మంచిదికాదని స్పీకర్ రూలింగ్ యిచ్చారు.

ప్రశ్నకు సమాధానమిస్తూ కాశ్మీర్ శాసన సభలో మంత్రి నవ్వటంపై స్పీకర్ పైవిధంగా రూలింగ్ యిచ్చారు.

స్పీకర్‌పట్ల వున్న గౌరవాన్ని మరిచిపోయి నవ్వటం మంచిదికాదని ఆయన అన్నారు.

సోవియట్‌పట్ల యుగోస్లావియా ప్రతికూల ప్రచారం

సోవియట్ స్కయా విమర్శ

మాస్కో, ఏప్రిల్ 6

సోవియట్ యూనియన్ పట్ల యుగోస్లావియా పత్రికలు అమిత్ర వైఖరిని అవలంబిస్తున్నాయనీ. ఇదు దేశాల మధ్య మైత్రీ భావాన్ని కలుషితం చేస్తున్నాయని 'సోవియట్ స్కయా రోస్సియా అనే' పత్రిక ఒక వ్యాసంలో పేర్కొంది

యుగోస్లావ్ పత్రికల యీవైఖరి సోషలిజం వ్యతిరేకులకు మాత్రమే సంతోషం కలిగిస్తుందని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీకి చెందిన ఆ పత్రికవ్రాసింది.

చైనా, అల్బేనియాల్లో తయారవుతున్న సోవియట్ వ్యతిరేక సమాచారాన్ని యుగోస్లావ్ పత్రికలు ఎగి గట్టుకొని పునర్ముద్రిస్తున్నాయని (సోవియట్ - చైనా పోరాటంపట్ల తాటస్థ్యం వహిస్తున్నాయని) కూడా ఆ పత్రిక విమర్శించింది.

గత వేసవిలో జెకోస్లవేకియాలోకి సోవియట్ నాయకత్వాన వార్సా రాజ్యాల సేనల ప్రవేశంనాటినుండి యుగోస్లావియాలో సోవియట్ వ్యతిరేక ప్రచారం జోరైందనీ. మైత్రీ భావంతో చేసే విమర్శ హద్దులను ఆ ప్రచారం దాటి పోయిందని ఆ పత్రిక పేర్కొంది

జెక్ పాత్రికేయులపై పార్టీ నాయకుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

జెకోస్లావేకియాలో ప్రచార సాధనాలపై విధించబడిన తీవ్ర నిర్బంధాలపట్ల జెక్ పత్రికేయ సంఘ బాధ్యతా రహిత ధోరణిని పై కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిన్న తీవ్రంగా ఖండించారు

పై ఎత్తివేయబడిన పత్రికా కార్యక్రమాలకు, సిద్ధాంతాలకూ భిన్నంగా ప్రవర్తిస్తున్నారని. దేశంలోని కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులకు ఇండియాలోనూ ఇదే పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు.

ఇటీవల జెకోస్లావేకియాలో సంభవించిన రాజకీయ వ్యతిరేక ఘటనల్లో వాల్గొన్న విద్రోహశక్తులను తిరుగుబాటుకు, నేరస్తులను ప్రాగ్ నుండి వెళ్ళగొడుతున్నారని బి బి సి వార్తా సంస్థ తెలుపుతోంది

ప్రత్యేక తపాలబిళ్ళ విడుదల

జలియన్‌వాలాబాగ్ మృత వీరుల స్మారకార్థం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

జలియన్ వాలాబాగ్ మృతవీరుల 50 వ వర్ధంతి సందర్భంగా తంతి తపాలాశాఖ ఈ నెల 13 వ తేదీన ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేయనున్నది.

ఈ తపాల బిళ్ళ ఖరీదు 20 పైసలు. జలియన్ వాలాబాగ్ కాల్పులలో తూటాలుతగిలి గోడ కొంతభాగాన్ని. ఆ గోడ వద్ద రెండు హస్తాలు పుష్పాలను జారవిడుస్తున్న దృశ్యాలు ఈ తపాలాబిళ్ళలో ముద్రించారు.

మారిషస్ దీవిలో మహాత్మా గాంధి తపాలా బిళ్ళలు విడుదల

మహాత్మాగాంధీ స్మృతి చిహ్నంగా మారిషస్ ఆరు ప్రత్యేక తపాల బిళ్ళలను జూలై నెలలో విడుదల చేస్తుంది.

ఈ విషయాన్ని తంతి తపాలాశాఖ డైరెక్టర్ ఎల్. పి. జైన్ తెలియజేశారు.

సర్వారాయ జౌళి మిల్లు కార్మికుని హఠాన్మరణం

కాకినాడ, ఏప్రిల్ 5

స్థానిక సర్వారాయ జౌళిమిల్లులో పనిచేసే కార్మికుడు శ్రీ కొత్తపల్లి సుబ్బారావు నిన్న సాయంత్రం పత్తిబేళ్ళతెచ్చే ట్రాక్టరుమీద నుండి పడిపోయి చనిపోయాడు.

కార్మికులు స్థానిక శాసనసభ్యుడు, కార్మిక నాయకుడు శ్రీ సి. వి. కె. రావు అధ్యక్షతన సమావేశమై, మృతునికి తోహదులర్పించారు. అతడు చనిపోవుటకు దారితీసిన పరిస్థితులపై విచారణ జరిపి, నష్టపరిహారం యివ్వాలని కోరుతూ తీర్మానించారు.

జౌళిమిల్లును నేడు మూసివేయడంలో, మృతకార్మికుని కార్మికులంతా ఊరేగింపుగా తీసుకువెళ్ళి, అంత్యక్రియలు జరిపారు.

ఉక్కు కర్మాగార నిర్మాణావకాశంపై సోవియట్‌తో చర్చలు

5 గురుతో పాక్ బృందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

కాలాబాగ్‌లో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణావకాశాలను గురించి సోవియట్ యూనియన్‌తో చర్చలు జరిపి, వివేదికను తయారు చేసేందుకుగాను అయిదుగురు సభ్యులతో కూడిన పాకిస్తాన్ ప్రతినిధి వర్గమొకటి త్వరలో సోవియట్ యూనియన్‌కు వెళ్ళనున్నది.

సోవియట్ నిపుణులతో చర్చలు జరిపిన మీదట పాకిస్తాన్ స్టీల్‌మిల్స్ కార్పొరేషన్‌కు యీ బృందం నివేదికను సమర్పిస్తుంది.

అటుపిమ్మట, ఆ ప్రతినిధి వర్గంలోని ఇద్దరు సభ్యులు లండన్‌కువెళ్ళి బ్రిటన్ సహకారంతో కరాచీలో ఉక్కు కర్మాగార స్థాపనావకాశాలపై చర్చలు జరుపుతారని. రెండు నివేదికలూ వచ్చే నెలలో కార్పొరేషన్‌కు సమర్పింపబడతాయని తెలుస్తోంది.

మురార్జీ సింగపూర్ పర్యటన

సింగపూర్, ఏప్రిల్ 5

ఉప ప్రధాని మురార్జీ దేశాయి, సింగపూర్ ప్రధాని లీకువాన్‌యూతో రేపు గంటన్నర సంప్రతింపులు జరుపుతారు. రేపటి నుండి మురార్జీ సింగపూర్‌లో మూడు రోజుల పర్యటన సందర్భంగా సంప్రతింపులు జరుపుతారు.

రేపు ఉదయం మురార్జీ 4 గంటలకు సింగపూర్‌వెళ్ళి అక్కడి అధికారి అధివతి భవనంలో ఒక రోజు వుంటారు.

సోమవారం ఉదయం ఆయన సింగపూర్ ప్రధానిని, అధ్యక్షుని కలుసుకుంటారు.

రేపు సాయంత్రం ముఖ్యమంత్రిని దేశాయ్ కలుసుకోడానికి ముందుగా, సింగపూర్ ఆర్థికమంత్రి గోకెంగ్‌స్వీ ఆయనను కలుసుకుంటారు.

సోమవారం రాత్రి దేశాయ్‌కి ఆర్థిక మంత్రి గోపందు చేస్తారు.

మంగళవారంనాడు శ్రీ మురార్జీదేశాయ్ జూరాంగ్ పారిశ్రామిక కేంద్రాన్ని సందర్శిస్తారు. సాయంత్రం విదేశ పత్రికా విలేకరుల సంఘం నేనిచ్చే విందుచేస్తుంది.

మంగళవారం రాత్రి మురార్జీ తిరిగి న్యూఢిల్లీ వస్తారు.

బ్రిటిష్ విమానసంస్థ సిబ్బంది సమ్మె విరమణ

జీతం పెంపుపై అంగీకారాసంతరం

లండన్ ఏప్రిల్ 6

బ్రిటిష్ అంతర్జాతీయ వైమానికసంస్థ సిబ్బంది జీతం పెంపుసమస్యపై జరిపిన 6 రోజుల సమ్మె నిన్న జయప్రదంగా ముగిసింది.

జీతాల పెంపు కమిటీలో సిబ్బందికి యాజమాన్యానికి మధ్య ఒప్పందం జరిగింది.

ఈ సమ్మె విరమణగా బ్రిటిష్ విమాన సంస్థకు 25 లక్షల పౌండ్లు నష్టంవచ్చినట్లు అంచనావేస్తున్నారు.

అయూబ్ పతనానికి దారితీసిన చిన్న ఘటన

కరాచీ, ఏప్రిల్ 6

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పతనానికి దారితీసిన అతి స్వల్ప సంఘటనపై ఏ. పి. వార్తా సంస్థ ఈ క్రింది వివరాలను తెలియజేస్తోంది.

పాకిస్తాన్ వాయువ్య ప్రాంతంలో హైబర్ కనుమ సమీపంలో వున్న జమ్రూద్ అనే పట్టణంలో కొందరు విద్యార్థులు పరిహద్దు మార్కెట్లో కొన్నివస్తువులు కొన్నారు ఆ సరిహద్దు మార్కెట్లో కొన్న వస్తువులపై కస్టంహ్యూటీ వుండదు.

కాని కొంతమంది కస్టమ్స్ అధికారులు వారిని నిలదీసి, వారు కొన్న వస్తువులన్నీ దొంగవస్తువులని వరాభవించి తన్ని తగలేశారు.

ఆ విద్యార్థులు రావల్పిండి చేరుకోగానే అక్కడ ఒక ప్రముఖ రాజకీయవేత్త వచ్చారని తెలిసి ఆయన దగ్గర మొరపెట్టుకోడానికి వెళ్ళారు

ఆ ప్రముఖ రాజకీయవేత్త ఎవరో కాదు. ఒకప్పుడు అయూబ్‌ఖాన్‌కు ప్రియస్నేహితుడు ప్రస్తుతం అయూబ్ వరమద్వేషి. మాజీ విదేశాంగమంత్రి జుల్‌ఫికర్ అలీ భుట్టో.

భుట్టో బసచేసిన హోటల్‌కు వెళ్ళబోతుంటే పోలీసులు మళ్ళీ అడ్డుకాయించారు.

వారిలో ఒక విద్యార్థి నాయకుడు పోలీసులను తోసుకుని లోపలకు వెళ్ళబోతోంటే అతన్ని పోలీసులు నిర్దాక్షిణ్యంగా బయటకు నెట్టి వేశారు.

విద్యార్థులు మొక్కవోని ధైర్యంతో మళ్ళీ మామూయత్నం కాగా పోలీసులు ఈసారి లాఠీచార్జీ చేసి, సంతృప్తి చెందక కాల్పులు జరిపి ఒక విద్యార్థిని బొట్టబెట్టుకున్నారు.

ఈ వార్త మొత్తంపాకిస్తాన్‌అంతా కార్చిచ్చులావ్యాపించింది. విద్యార్థులంతా అట్టుడికిపోయారు. దాదాపు ప్రతిపట్టణంలోను, నగరంలో విద్యార్థులు పోలీసుల్ని, సైన్యాన్ని బహిరంగంగా సవాలుచేస్తూ అనేకప్రదర్శనలు చేశారు.

కరాచీ, లాహోర్, రావల్పిండి, ఢాకాలో విద్యార్థులు జరుపుతున్న ప్రదర్శనలో కార్మికులు, సామాన్య ప్రజలు పాల్గొన్నారు.

వీరుకూడా అయూబ్‌ఖాన్ మంత్రివర్గాన్ని ఎదిరిస్తూ ప్రదర్శనలు జరిపారు.

పదిసంవత్సరాలపాటు అయూబ్ నిరంకుశ పరిపాలనను సహించిన పాకిస్తాన్ ప్రజలు ఒక్కసారిగా తిరుగబడ్డారు. ప్రజల్లోనే ఒక్కసారిగా ఉవ్వెత్తున లేచింది. ప్రజలు ఎదురెక్కిన లేకుండా నిరంతరం పోరాటాలు, ప్రదర్శనలు సాగిందారు.

అతిదైన్య స్థితిలోవున్న విద్యా పరిస్థితులను వ్యతిరేకిస్తూ విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. రాజకీయ స్వేచ్ఛ కావాలని, అయూబ్ పరిపాలనలో అవినీతి పెచ్చరిల్లిందని నిరసన తెలియజేస్తూ ఊరేగింపులు జరిపారు.

స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలని ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని రాజకీయ నాయకులు ఆందోళన చేశారు. కార్మికులుహెచ్చు వేతనాలకు డిమాండ్ చేశారు.

నవంబరు నవమ తేదీన, పెషావర్‌లో అయూబ్‌ఒకబహిరంగసభలో ఉపన్యసిస్తుంటే ఒక విద్యార్థి రెండు సార్లు తుపాకీపేల్చాడు. దానితో ఫీల్డ్‌మార్షల్ అయూబ్ భావస్థైర్యం సడలిపోయింది.

ఈ విద్యార్థి ఉద్యమాన్ని మొదట్లోనే తుంచివేయడానికి ఉట్టోను, ఒక పన్నెండు మంది విద్యార్థి నాయకుల్ని అరెస్టు చేశాడు. దీనితో విద్యార్థులు మరింత పెద్దయెత్తున ప్రదర్శనలు జరిపి వీధుల్లో "అయూబ్‌కు చావుమూడింది" అంటూ నినాదాలు చేశారు.

నాలుగురోజుల అనంతరం పైమానిక దళాధిపతి ఆస్గర్‌ఖాన్ ఈ ఉద్యమంతో చేతులు కలిపాడు.

ఆందోళన చేస్తున్న రాజకీయచేతన్ని గూండాలముఠాగా ప్రభుత్వం త్రోసివుంచింది ఆ ఆందోళన పోరాటాలు చివరికి. చివరికి ఫిబ్రవరి 14 వ తేదీన పెద్ద గారివానగా పరిణమించింది. 14 వ తేదీన యావత్తు పాకిస్తాన్‌లో సార్వత్రిక సమ్మె జరిగింది.

పాకిస్తాన్ పౌర జీవితం స్థంభించిపోయింది. ప్రదర్శకులు వీధుల్ని వణకుతున్నారు. పోలీస్‌స్టేషన్లపై దాడిచేశారు.

ఈ సంఘటనలకు అయూబ్ ఎంతో ఆందోళనచెంది ప్రతిపక్షాల డిమాండ్లకు తలలొగ్గడం ప్రారంభించారు. కాని యిది ఇంతటితో ఆగలేదు. తిరిగి ఎన్నికలలో తాను పాల్గొనబోనని, ఎన్నికలు జరుపుతానని. పార్లమెంటరీ తరహాలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తానని చెప్పేస్థితి వచ్చింది.

తూర్పుపాకిస్తాన్‌లో అయూబ్‌కు, పశ్చిమ పాకిస్తాన్